# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 13 ఏప్రిల్ 2026 | సంపుటి: 22 | సంచిక: 196 | వెల: రూ.7 | పేజీలు: 12+8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


### మహిళా రిజర్వేషన్ బిల్లుల ఆమోదానికి

## ఎంపీలంతా ఏకం కావాలి

### లోక్ సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాని లేఖ



మహిళా రిజర్వేషన్ చట్టాన్ని దాని నిజమైన స్ఫూర్తితో అమలుచేసే సమయం వచ్చిందంటూ లోక్‌సభ, రాజ్యసభ ఫ్లోర్ లీడర్లకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ లేఖ రాశారు. 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి మహిళా రిజర్వేషన్ కోటా అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. మహిళా రిజర్వేషన్ చట్టం (నారీ శక్తి వందన్ అధినియం)తో ముడిపడిన సవరణ బిల్లులను ఏకగ్రీవంగా ఆమోదించడానికి లోక్‌సభ, రాజ్యసభ సభ్యులంతా ఏకం కావాలని ప్రధాని పిలుపునిచ్చారు. విస్తృతమైన చర్చల తర్వాతే ఈ చట్టాన్ని త్వరితగతిన అమల్లోకి తేవాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.

**- న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నినాదం)**

2

## ఆశా భోంస్లే అస్తమయం



### ముంబై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస

- **కన్నీళ్లతో ప్రకటించిన భోంస్లే కుమారుడు, మనవరాలు**
- **సోమవారం శివాజీ పార్క్‌లో అంత్యక్రియలు**
- **20కి పైగా భాషల్లో 12,000 పాటలు పాడిన గాన దిగ్గజం**

భారతీయ సంగీత ప్రపంచంలో ఓ శకం ముగిసింది. సుప్రసిద్ధ గాయని ఆశా భోంస్లే ఇక లేరు. తీవ్ర అస్వస్థతతో శనివారం ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆశా భోంస్లే.. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. శనివారం తీవ్రమైన నీరసం, ఛాతీలో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో వైద్యులు ఐసీయూకి తరలించి చికిత్స అందించినప్పటికీ ఫలితం దక్కలేదు. ఆమె మరణ వార్తను కుమారుడు ఆనంద్ భోంస్లే, మనవరాలు జానై భోంస్లే ధృవీకరించారు.

**- ముంబై (నినాదం)**

2

## ఆశా భోంస్లేకు ప్రముఖుల సంతాపం

'ఆశా భోంస్లే మరణ వార్త విని దిగ్భ్రాంతికి గురయ్యాను. దశాబ్దాల పాటు సాగిన ఆమె సంగీత ప్రస్థానం.. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఆమె కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నా. ఆశా భోంస్లే జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. ఆమె పాటలు ప్రజల జీవితాల్లో శాశ్వతంగా నిలిచి ఉంటాయి'

**- ప్రధాని నరేంద్ర మోదీ**

"ప్రముఖ గాయని, జాతీయ పురస్కార గ్రహీత, పద్మ విభూషణ్ ఆశా భోంస్లే లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన విశిష్ట సేవలు, దశాబ్దాల పాటు పలు భాషల్లో ప్రదర్శించిన అపూర్వ ప్రతిభ చిరస్మరణీయం. ఆమె మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా"

**- తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**

# రాష్ట్రంలో దోచుకో.. దాచుకో స్కీం



### క్యాతనపల్లి కావాలని మంత్రి అడుక్కుంటే సుమన్ ఇచ్చేవారు

### కాంగ్రెస్, బీజేపీలు చీకటి దోస్తులు.. సీఎం బావమరిదిపై ఏసీబీ విచారణ చేపట్టాలి

కేసీఆర్ తోనే తెలంగాణ శ్రీరామరక్ష..

బీఆర్ఎస్ కౌన్సిలర్లకు సన్మానం

బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్

**మంచిర్యాల, ఏప్రిల్ 12(నినాదం):** రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం ఎక్కడికక్కడ దోచుకుంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం నస్పూర్లోని జిల్లా బారాస కార్యలయంలో జిల్లా బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ఆరు గ్యారంటీలు 100 రోజుల్లో అమలు చేస్తామని అదికారంలోకి వచ్చిన ప్రభుత్వం 30 నెలలైన అమలు చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు 2500, కల్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారు వంటి అనేక హామీలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. సింగరేణి సీఎం బావమరిది సృజన్ రెడ్డి చేతిలో ఉందని ఆరోపించారు. సింగరేణిలో ఎవరైనా టెండర్ వేయాలంటే దేశంలో ఎక్కడా లేని విదంగా సైట్ విజిట్ నిబంధన పెట్టారని పేర్కొన్నారు. టెండర్లు పాల్గొన్న వారికి సర్టిఫికెట్ ఇవ్వకుండా బావమరిది ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాక సీఎం బావమరిదికి కేంద్ర ప్రభుత్వ

...మిగతా 2లో



### టిఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి

## నష్టపోయాం

### మళ్లీ టీఆర్ఎస్‌గా ఉండాలని కోరుకుంటున్నాం

### పార్టీ పేరు మార్పుపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

2




## సత్తాచాటిన బాలికలు

### ఇంటర్ ఫలితాలు విడుదల

**సెకండియర్‌లో అత్యధిక పాస్ పర్సంటేజ్**

**హైదరాబాద్, ఏప్రిల్ 12 (నినాదం)**

తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల అయ్యాయి. ఫస్ట్ ఇయర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేశారు. ఈసారి ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్ చూసుకునేందుకు తెలంగాణ ఇంటర్ బోర్డు టెక్నాలజీని ఉపయోగించింది. సులువుగా ఫలితాలు చూసుకునేందుకు తొలిసారి వాట్సాప్‌లో కూడా తెలంగాణ ఇంటర్ రిజల్ట్స్‌ను చెక్ చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు తమ ఫలితాలు చూసుకుంటున్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న తెలంగాణ ఇంటర్మీడియట్ పరీక్షల ఫలితాలు రిలీజ్ అయ్యాయి. ఉదయం 11 గంటలకు తెలంగాణ ఇంటర్ బోర్డు.. ఫలితాలను విడుదల చేసింది. రాష్ట్రంలో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండియర్ కలిపి మొత్తం దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలు రాయగా.. ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో 66.20 శాతం మంది

...మిగతా 2లో

### ఏటీఎంలలో పెట్టాల్సిన రూ.1.20 కోట్లతో

## కస్టోడియన్లు జంప్!




### ఎస్ఆర్ నగర్‌లో ఏటీఎంలలో నగదు లెక్కల్లో తేడాలు

**ఆడిటింగ్‌లో వెలుగులోకి వచ్చిన మోసం**

**ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి పరారీలో ఉన్నారని ఇద్దరు ఉద్యోగులపై ఫిర్యాదు**

**కేసు నమోదు.. దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

2

### మహిళల ఆకాంక్షలకు

## రిజర్వేషన్ బిల్లు ప్రతీక

### మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ బిల్లుకు మద్దతివ్వాలి: బండి సంజయ్



**మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మహిళా సాధికారత గురించి మాట్లాడే పార్టీలన్నీ పార్లమెంట్‌లో బిల్లుకు మద్దతివ్వాలని కోరారు.**

**- హైదరాబాద్, ఏప్రిల్ 12 (నినాదం)**

2

### ఈతకు వెళ్లి ముగ్గురు

## మృతి

### పెదబయలులో విషాదం

**అల్లూరి సీతారామరాజు జిల్లా పెద బయలు మండలంలో విషాదం చోటు చేసుకుంది. పన్నెడా గ్రామానికి చెందిన ఐదుగురు బాలురు మత్స్యగెడ్డలో ఈత కొట్టేందుకు వెళ్లగా అందులో ముగ్గురుమృత్యువాత పడ్డారు.**

**-అల్లూరి జిల్లా (నినాదం)**

2

### జులై 3 నుంచి

## అమర్‌నాథ్ యాత్ర

### షెడ్యూల్ ప్రకటించిన ప్రభుత్వం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 12 (నినాదం)**

హిందువులందరికీ ఎంతో ప్రత్యేకమైన అమర్‌నాథ్ యాత్ర షెడ్యూల్‌ను జమ్మూకశ్మీర్ ప్రభుత్వం ప్రకటించింది. జులై 3 నుంచి ప్రారంభమై 57 రోజుల పాటు యాత్ర సాగనున్నట్లు తెలిపింది. ఆగస్టు 28 రక్షా బంధనం పర్వదినం రోజున యాత్ర ముగుస్తుంది. 2026కు సంబంధించి అమర్‌నాథ్ యాత్ర వివరాలను జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ ప్రకటించారు. జులై 3న యాత్ర ప్రారంభం కానున్నట్లు తెలిపారు. జూన్ 29న జ్యేష్ఠ పూర్ణిమ సందర్భంగా పరమేశ్వరునికి ప్రథమ పూజ నిర్వహించనున్నారు.



### ఐబీఎంకు విశాఖ

## స్వాగతం

### ఆరేళ్ల విరామం తర్వాత తిరిగి వైజాగ్‌కు వస్తున్న టెక్ దిగ్గజం

- **మొదటగా 500 మందికి పైగా ఉద్యోగాలు కల్పించే అవకాశం**
- **రూ.321 కోట్ల ఎగుమతులు లక్ష్యంగా ఐబీఎం ప్రణాళిక**
- **నారా లోకేశ్ వెల్లడి**

2

### అమెరికా-ఇరాన్

## చర్చలు విఫలం

- అమెరికా తమ నమ్మకాన్ని గెలవడంలో విఫలమైందన్న ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఘలీబాఫ్
- తమ షరతులను ఇరాన్ అంగీకరించలేదంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఆరోపణ
- అణ్వాయుధాలు తయారు చేయబోమని దీర్ఘకాలిక హామీ ఇవ్వాలని అమెరికా డిమాండ్
- ఇప్పటికే తమ తుది ప్రతిపాదనను ఇరాన్ ముందు ఉంచామని వెల్లడి

అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ రేపిన అమెరికా–ఇరాన్ ఉన్నత స్థాయి చర్చలు విఫలమయ్యాయి. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్ వేదికగా సుమారు 21 గంటల పాటు సుదీర్ఘంగా సాగిన ఈ మారథాన్ చర్చలు ఎలాంటి ఒప్పందం కుదరకుండానే ముగిశాయి. చర్చలు విఫలమవడంపై ఇరు దేశాలు పరస్పరం ఆరోపణలు చేసుకున్నాయి. చర్చల సమయంలో అమెరికా తమ నమ్మకాన్ని పొందడంలో పూర్తిగా విఫలమైందని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బఖేర్ ఘలీబాఫ్ ఆరోపించారు. **- ఇస్లామాబాద్, నినాదం**



2



### చైనాకు ట్రంప్

## వార్నింగ్

### నిప్పుతో చెలగాటం వద్దంటూ హెచ్చరిక

**వాషింగ్టన్ (నినాదం):** పశ్చిమాసియా యుద్ధం వేళ డ్రాగన్ కంట్రీ చైనాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బిగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్‌కు ఆయుధాలు పంపితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని చైనాను హెచ్చరించారు.




# అసాధారణ ఫలితాలు సాధించడం సివి రామన్‌కే సాధ్యం

**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం):** సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలను సాధించడం సివి రామన్ కళాశాలకే సాధ్యమని కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ కే.వీరయ్య, డైరెక్టర్లు వెంకటేశ్వర్లు, కుమారస్వామి, ప్రిన్సిపాల్ జి.ఎస్.ఎస్ ప్రకాష్ లు అన్నారు. ఆదివారం ప్రకటించిన ఐపీఈ 2026 మొదటి, రెండవ సంవత్సరం ఇంటర్ ఫలితాల్లో సివి రామన్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ విజయపరంపర కొనసాగించారు. ఈ కళాశాల విద్యార్థులు అన్ని గ్రూపుల్లో మంచి ఫలితాలను సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో విద్యార్థులు ఘనమైన ఫలితాలను సాధించినందుకు విద్యార్థుల తల్లిదండ్రులకు అందుకు కృషి చేసిన అధ్యాపక బృందానికి యాజమాన్య సభ్యులు అభినందనలు తెలిపారు. 900 కు పైగా మార్కులు 133 మంది విద్యార్థులు సాధించి జిల్లా రికార్డు సృష్టించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వి.మేఘన 993, కే.అక్షయ, హన్సిక, సానియా, ఎం.స్వాతి 992 మార్కులు, ఇ.శ్రావణి 991, శ్రీ హర్ష రెడ్డి 989, పీజీ.తనుశ్రీ, కే.కార్తీక్, హెచ్. సాగర్ 988 మార్కులు సాధించారు. బైపిసి సెకండియర్ లో సి.లక్ష్మీ నారాయణ 991, పి.సూర్య వర్షిని 986, జి.మధు మోహన్ రెడ్డి, జి.కావ్య 979 మార్కులు సాధించారు. ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో వి.నందిని 983, సి.జ్ఞానేశ్వరి 967, సిఇసి ద్వితీయ సంవత్సరంలో ఆర్.వైష్ణవి 884, రామాంజనేయులు 828, ఎంపీసీ మొదటి సంవత్సరంలో కే.నవ్య సుధా, ఏ.కావ్య 468 మార్కులు, మనస్విని, జయసూర్య, నరసింహ, సుమన్ లు 467 మార్కులు, శ్రావణి 466, అక్షయ 465 మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. బైపీసీ మొదటి సంవత్సరంలో



మురళీకృష్ణ 433, అభిలాష్ 427, హారిక 423, ఎంపీసీ మొదటి సంవత్సరంలో రాకేష్ నాయుడు 489, గురు ప్రసాద్ 475, సీఈసీ మొదటి సంవత్సరంలో కే.శివకుమార్ 479, కే.అనిల్ 475, మోజెస్ 466 మార్కులు సాధించారు. అద్భుతమైన మార్కులు సాధించిన విద్యార్థులకు కళాశాల యాజమాన్యం సభ్యులు పూల బోకెలతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎస్.వెంకటరమణ, జమీర్ ఖాన్, మల్లికార్జున్, వెంకటేశ్వర్ రెడ్డి, లింగస్వామి, శ్రీధర్, చంద్రశేఖర్, హనుమంతరావు, మనీ వర్ధన్, మహేందర్, రమేష్, రవి, శేఖర్ గౌడ్, మహేష్ ఉన్నారు

## ఇంటర్ ఫలితాల్లో శ్రీఅరోరా ప్రభంజనం

### ఎంపిసి విభాగంలో రాష్ట్ర స్థాయి ర్యాక్ సాధించిన భవాని



**మిర్యాలగూడ ఏప్రిల్ 12 (నినాదం):** ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలలు ఉత్తరు ఫలితాలను సాధించిన విద్యార్థులను శ్రీ అరోరా జూనియర్ కళాశాల ప్రినిపల్ పోరెడ్డి దుర్గారెడ్డి అభినందించారు. ప్రథమ సంవత్సర ఫలితాల్లో ఎంపిసి విభాగంలో స్టేట్ ర్యాక్ సాధించిన పి.భవాని (463/970), బైపిసి విభాగంలో కె.శ్రావ్య (396/440), సిఈసీ విభాగంలో ఐ. శివసాయి, (427/500). ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎంపిసి విభాగంలో ఎస్.కె. Sk-జహ్రా తబస్సుమ్ (960/1000), బైపిసి విభాగంలో ఎండి. అఫ్రీన్ బేగం (904/1000), సీఈసీ విభాగంలో నక్షత (935/1000) టౌన్ ఫస్ట్, వీరాతో పాటు ప్రథమ సంవత్సర ఫలితాల్లో 400 మార్కులకు పైగా వచ్చిన 22 మంది విదానరులను మరియు ద్వితీయ సంవత్సర ఫరితాలలో ( 900 మార్కులకు పైగా వచ్చిన 25 మంది విద్యార్థులను కళాశాల డైరెక్టర్లు మట్టయ్య, వెంకటేశ్వర్లు, పరమేశ్, రాజశేఖర్, నర్సింహ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినంధించారు.

## ఇంటర్ ఫలితాలలో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12 (నినాదం):** ఇంటర్ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ లతో మరోసారి సత్తా చాటి ప్రభంజనం సృష్టించారు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో డి. దీప్తి 994/1000. కె మహతి 991/1000. బి ప్రవీణ్ 989/1000, సెకండ్ ఇయర్ బైపిసిలో కే. మేఘన 992/1000. ఎన్. సిరి 985/1000. ఇంటర్ ప్రథమ సంవత్సరం బైపీసీలో బి. సిరి 438/440. అయాన్ 436/440. డి భార్గవి 432/440. జె. చందన 431/440. బి సాయి నాగేంద్ర 429/440. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీలో టి హన్సిక రెడ్డి 466/470. జి శ్రావణి 466/470. ఎన్. ఎన్. జాన్వి 466/470. కె. హిమావర్షిని 464/470. ఆర్. శివమణి 461/470. అష్రాఫ్ అలీ 461/470 జిల్లాలోనే అగ్రగామిగా నిలిచారు.ఫలితాలు ఏవైనా అత్యుత్తమ ప్రతిభను కనబరిచి రాష్ట్ర, జిల్లా స్థాయి ర్యాంకులతో “కెఎల్ఎన్ కళాశాల” పేరును ఉమ్మడి నల్గొండ జిల్లాలోనే కాక తెలంగాణ రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుతూ మిర్యాలగూడకు విద్యార్థులు వన్నె తెచ్చారు. ప్రతిభ కనబరిచిన ర్యాంకర్లకు కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు టి. నరేందర్ రెడ్డి, పి.ఎల్.ఎన్.రెడ్డి, టి. హనుమంత రెడ్డిలు అభినందించి, స్వీట్లు తినిపించారు.

## బైపిసిలో టాపర్‌గా నిలిచిన కన్నె కంటి శ్రీనిధి



**నల్గొండ ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం):** నల్గొండ పట్టణంలోని ఎస్సార్ జూనియర్ కళాశాలలో బైపిసి ప్రథమ సంవత్సరం చదువుతున్న కన్నెకంటి శ్రీనిధి ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించి కళాశాల టాపర్ గా నిలిచింది. కళాశాల జోనల్ కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి విద్యార్థిని శ్రీనిధి ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ కళాశాల విద్యార్థులు అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించారని అందుకు సహకరించిన అధ్యాపకులకు విద్యార్థుల తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**వలిగొండ, ఏప్రిల్ 12 (నినాదం):** ఆదివారం వెలువడిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో స్థానిక శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని గంజి సరస్వతి ద్వితీయ సంవత్సరం బైపీసీ లో 1000 మార్కులకు గాను 983 మార్కులు, ప్రథమ సంవత్సరంలో అత్యధిక మార్కులు పి. సాహితీ 500 మార్కులు గాను 488 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. పరుశరాములు అధ్యాపకుల బృందం విద్యార్థులను అభినందించారు.

## మణికొండ జిల్లా పరిషత్ పాఠశాల పూర్వ విద్యార్థుల ఘనత

### ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ఆణిముత్యాలు



**రాజేంద్రనగర్, ఏప్రిల్ 12 (నినాదం):** ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి గర్వకారణంగా నిలిచారు. 2023-24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు, ఆదివారం వచ్చిన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఎస్. భార్గవి 1000/ 995 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు కైవసం చేసుకోవడం విశేషం. మిగిలిన విద్యార్థులు కూడా పోటాపోటీగా తన సత్తా సాటారు కుష్వంత్: 1000/979, చక్రిక: 1000/975 జ్యోత్స్న: 1000/965 పూజ సింగ్: 1000/947 శిరీష: 1000/930,ప్రభుత్వ పాఠశాలలో చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించిన ఈ విద్యార్థుల ప్రతిభను గుర్తించి గ్రామ మాజీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణ రెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కష్టపడి చదివితే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దేనిలోనూ తక్కువ కాదని, ఈ విద్యార్థులే దానికి నిదర్శనమని కొనియాడారు. భవిష్యత్తులో వీరు మరిన్ని ఉన్నత పదవులను అధిష్టించాలని ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో మణికొండ జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు నిరంజన్, గ్రామ పెద్దలు మహిపాల్ రెడ్డి, గంగాధర్, ఉపాధ్యాయులు అనిత, రజని, శివరాం తదితరులు పాల్గొని విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## అధికార పార్టీ నాయకులు భూ దందాలు మానుకోవాలి

### వట్టే జానయ్య యాదవ్

**సూర్యాపేట ప్రతినిధి ఏప్రిల్ (నినాదం):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 29వ వార్డులో ఉన్న వజ్రా హోమ్స్ లో 2015 నుంచి 2018 వరకు అన్ని అనుమతులు తీసుకొని సక్రమ రిజిస్ట్రేషన్ పత్రాలు కలిగి ఇండ్లు కట్టుకొని నివాసం ఉంటున్నారని ప్రస్తుతం నల్ల ఉమా జ్యోతి రెడ్డి తప్పుడు దస్తావేజులు సృష్టించి అక్రమంగా అధికార పార్టీ నాయకులు వజ్రా హోమ్స్ లో స్థలాలను ఆక్రమించుకునేందుకు బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. ఆదివారం వజ్రా హోమ్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమా జ్యోతి రెడ్డికి వజ్రా హోమ్స్ లో ఎలాంటి భూమి లేకుండా తప్పుడు దస్తావేజులు సృష్టించి వజ్రా హోమ్ 9000 గజాలు తన భర్త చిత్తరంజన్ రెడ్డి పేరా ఉన్నట్లు చూపిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ విషయమై గతంలో తాను చేసుకున్న అగ్రిమెంట్ ప్రకారం కోర్టు కేసులను క్లియర్ చేసి రిజిస్ట్రేషన్ చేస్తానని నమ్మించి తన వద్ద డబ్బులు తీసుకొని ప్రస్తుతం తప్పుడు పత్రాలతో భార్యాభర్తలు అధికార పార్టీ నాయకులతో అగ్రిమెంట్ చేసుకున్నారని తెలిపారు. ఈ విషయమై సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయిందని అనంతరం తప్పుడు దస్తావేజులు రద్దు చేసుకుంటామని మాట్లాడి తన నుంచి 20 లక్షలు తీసుకొని



అమెరికాకు వెళ్ళిపోయినదని అన్నారు. ప్రస్తుతం ఆ తప్పుడు దస్తావేజుల ద్వారా అగ్రిమెంట్ చేసుకున్న అధికార పార్టీని కూడా మోసం చేయగా సూర్యాపేట రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారని తెలిపారు. గత ఫిబ్రవరి మాసంలో అమెరికా నుండి హైదరాబాద్ కు వచ్చి అధికార పార్టీ నాయకుల అండదండలతో ఎలాంటి భూమి లేకున్నా తప్పుడు దస్తావేజుల ద్వారా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. వజ్రా హోమ్స్ లో ఉన్న ప్లాట్లను ఇండ్ల స్థలాలను ఆక్రమించుకునేందుకు అనేక రకాలుగా ప్రయత్నిస్తున్నారనీ వీరిపై విచారణ చేసి మరల ఇలాంటి మోసాలకు పాల్పడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళా 42 శాతానికై పోరుబాట

- బీసీ జేఏసీ చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్



**ఎల్ బినగర్, నినాదం:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ సంఘాల బలోపేతం కోసం బీసీ సాధికారత బీసీ రాజ్యాధికార దిశగా రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా బీసీ కులగణన సాధన మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళా సబ్ కోట సాధన బీసీ 42 శాతం రిజర్వేషన్ సాధన దిశగా కృషి చేయాలని బీసీ సంఘాల తరపున నూతనంగా నియమితులైన బీసీ జేఏసీ చైర్మన్ ముద్దగౌని సతీష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీసీల ఆశాజ్యోతి మాజీ ఎంపీ హనుమంతరావు, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, జాతీయ బీసీ సంఘాల సమైక్య ప్రతినిధులకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## అసంపూర్తిగా వేసిన రోడ్డును వెంటనే పూర్తి చేయాలి

**వలిగొండ, ఏప్రిల్ 12 (నినాదం):** వలిగొండ నుండి కాటేపల్లి వరకు ఇటీవల నిర్మించిన డబుల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా పులిగిల్ల గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, ప్రమాదకరంగా రోడ్డు పక్కనే ఉన్న బావుల వద్ద రక్షణ గోడల నిర్మాణం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. ఆదివారం పులిగిల్ల గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపి మాట్లాడుతూ వలిగొండ నుండి కాటేపల్లి వరకు నిర్మాణం చేసిన బీటీ రోడ్డు పనులు పులిగిల్ల గ్రామంలో అసంపూర్తిగా మిగిలిపోయాయని వెంటనే మిగిలిపోయిన పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామంలో రోడ్డు పక్కన మూడు చోట్ల ప్రమాదకరమైన బావులు ఉన్నాయని రోడ్డును నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కాని, ప్రభుత్వ అధికారులు కాని ఈ బావుల చుట్టూ రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రక్షణ గోడలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పైస్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు ప్రజల్ని సమీకరించి పెద్ద



ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మారబోయిన నరసింహ, వేముల నాగరాజు, వరికుప్పల యాదయ్య, కొమ్మిడి సత్తిరెడ్డి, వేముల ఆనంద్, వడ్డెమాని మధు, ఈర్ల కిష్టయ్య, వేముల నరసింహ, మారబోయిన కిష్టయ్య, వరికుప్పల వెంకటయ్య, వేముల నర్సింగరావు, వరికుప్పల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## క్వారీలో ఈతకు వెళ్లిన పెయింటింగ్ కార్మికుడు మృతి

**జవహర్ నగర్, ఏప్రిల్ 12 (నినాదం):** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ లో ఆదివారం విషాదం చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదులు తెలిపిన వివరాల ప్రకారం సరదాగా ఈతకు వెళ్లిన ఓ యువకుడు క్వారీ గుంతలో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.అరుంధతి నగర్‌కు చెందిన వల్లపు మహేష్ (23) వృత్తిరీత్యా పెయింటింగ్ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన మహేష్, తన అమ్మమ్మ లింగమ్మ వద్దే ఉంటూ జీవిస్తున్నాడు ఆదివారం పని లేకపోవడంతో, స్నేహితులతో కలిసి ఈత కొట్టేందుకు స్థానిక అరుంధతి నగర్ సమీపంలోని క్వారీ కుంటకు వెళ్లాడు.బంతి కోసం వెళ్లి ఈత కొడుతున్న



సమయంలో క్వారీ లోపల ఒక చిన్న బంతి కనిపించడంతో, దానిని పట్టుకోవడానికి మహేష్ మరికొంత లోపలికి వెళ్లాడు. ఆ క్రమంలో నీటి లోతును అంచనా వేయలేక మహేష్ నీటిలో చిక్కుకుపోయాడు. స్నేహితులు అతడిని కాపాడే ప్రయత్నం చేసినప్పటికీ, ఫలితం లేకపోయింది. క్షణాల్లోనే మహేష్ నీటి అడుగుకు వెళ్లిపోయాడు. కాలనీ వాసుల సమాచారంతో వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు డి.ఆర్.ఎఫ్ (డి ఆర్ ఎఫ్ ) బృందం క్వారీలో గాలింపు చర్యలు చేపట్టింది. గంటల తరబడి శ్రమించి మహేష్ మృతదేహాన్ని బయటికి తీశారు. ఘటనా స్థలానికి చేరుకున్న 108 అంబులెన్స్ సిబ్బంది పరీక్షించి అప్పటికే మహేష్ మృతి చెందినట్లు ధృవీకరించారు.తన మనవడికి ఈత రాకపోవడం వల్లే నీట మునిగి చనిపోయాడని అమ్మమ్మ లింగమ్మ కన్నీరుమున్నీరుగా విలపించింది. ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో అరుంధతి నగర్‌లో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం



**రాజేంద్రనగర్ ఏప్రిల్ 12 (నినాదం):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శివరాంపల్లి సర్వారెడ్డి కాలనీ గ్రీన్‌లో ఆదివారం ఉదయం భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. శు భకార్యాల లో డెకరేషన్ సామాగ్రి నిల్వ ఉంచిన గోదాములో ఒక్కసారిగా మంటలు చెలరేగి స్థానికులను భయభ్రాంతులకు గురిచేశాయి. గోదాములో ఉన్న ప్లాస్టిక్ డెకరేషన్ వస్తువులు, ఫ్లెక్సీలు, థర్మాకోల్ సామాగ్రి పెద్ద మొత్తంలో ఉండటంతో రెండు గంటల పాటు మంటలు ఆకాశాన్ని తాకేలా వేగంగా వ్యాపించాయి. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడుతూ కొద్దిసేపటికే గోదాం పక్కనే ఉన్న నివాస గృహానికి కూడా వ్యాపించడంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఆ గోదాములో ఉన్న ప్లాస్టిక్ సామాగ్రి కాలిపోవడంతో దట్టమైన నల్లటి పొగ కాలనీ మొత్తం వ్యాపించి స్థానికులు ఉక్కిరిబిక్కిరయ్యారు. స్థానికులు ఇళ్లను కాల్ చేసి బయటకు పరుగులు తీశారు సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అడ్రస్ సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంటలను అదుపు రావడానికి ప్రయత్నం చేశారు అయినప్పటికీ వంటలు అదుపులోకి రాకపోవడంతో స్థానికులు తీవ్ర ఆందోళన గురయ్యారు . అగ్ని ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ కోట్లల్లో ఆస్తి సంభవించినట్లు తెలుస్తుంది.

## గో సంరక్షణ మానవ మనుగడకు మూలం



**చింతపల్లి, ఏప్రిల్ 12 (నినాదం) :** మానవ మనుగడకు గో సంరక్షణ ప్రధాన మూలం అని ప్రవచన సార్వభౌమ చాగంటి కోటేశ్వరరావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి గోకులంలో 108 గరకు స్తంభాల స్థాపన కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోవు సమాజ శ్రేయస్సులో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉందన్నారు. గోపూజ చేసినవారికి ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచి కంటి ధనంజయ, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య, కోశాధికారి ఊరే కృష్ణయ్య, గంటసాల పవన్ కుమార్ , గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోని పద్మశాలీలు, చేనేతలు ఏకం కావాలి

- టెండర్ విధానం రద్దు చేయాలి
- చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్

**నల్లబెల్లి, ఏప్రిల్ 12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రాష్ట్రంలోని పద్మశాలీలు, చేనేత కార్మికులు ఏకమై తమ హక్కుల కోసం పోరాడాల్సిన అవసరం ఉందని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ పిలుపునిచ్చారు. వరంగల్ నగరంలోని కొత్తవాడ ప్రాంతంలో ఆయన పర్యటించి చేనేత సహకార సంఘాలను సందర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు మధనయ్య ఆయనకు స్వాగతం పలికారు.సంఘానికి చెందిన మగ్గాలను పరిశీలించిన రాపోలు, అక్కడి కార్మికులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను,తెలుసుకున్నారు. సంఘంలో నిల్వగా ఉన్న వస్త్రాల పరిస్థితి, రోజువారీ కూలి వేతనాలు, ఉపాధి అవకాశాలపై ఆయన ఆరా తీశారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న,ఇబ్బందులను ప్రత్యక్షంగా గమనించిన ఆయన, ప్రభుత్వం చేనేత రంగంపై అవలంబిస్తున్న విధానాలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెండర్ విధానాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. రైతు, నేత అన్నవి రెండు కళ్లులాంటివి. అలాంటి చేనేత రంగాన్ని బలహీనపరిచే విధంగా టెండర్ విధానం తీసుకురావడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. ఈ విధానం అమలు వల్ల చిన్న చేనేత కార్మికులు, సహకార సంఘాలు తీవ్రంగా నష్టపోతాయని, పెద్ద కంపెనీలకు మాత్రమే లాభం చేకూరుతుందని ఆయన అన్నారు.గతంలో చేనేత వస్త్రాల కొనుగోలు పాత పద్ధతిలో జరిగేదని, ఆ విధానం వల్ల కార్మికులకు స్థిరమైన ఉపాధి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం టెండర్ల ద్వారా ఆర్డర్లు పెద్ద సంస్థలకు మళ్లడంతో సహకార వ్యవస్థ బలహీనపడుతోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచించి టెండర్ విధానాన్ని రద్దు చేసి, పాత



విధానంలోనే చేనేత నిల్వలను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అలా చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా చేనేత కార్మికులను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ఉద్యమానికి దిగాల్సి వస్తుందని హెచ్చరించారు. చేనేత రంగానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు.ఇక చేనేత ఐక్య వేదిక రాష్ట్ర మీడియా కార్యదర్శి లింగమూర్తి మాట్లాడుతూ, చేనేత కార్మికులు తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్నిఎదుర్కొంటున్నారని తెలిపారు. సరైన మార్కెట్ లేకపోవడం, స్థిరమైన ఆర్డర్లు రాకపోవడం, ముడిసరుకు ధరలు పెరగడం, బకాయిల చెల్లింపులు ఆలస్యం కావడం వంటి సమస్యలు నేతన్నలను ఇబ్బందులకు,గురిచేస్తున్నాయని చెప్పారు. కొత్తగా తీసుకొచ్చిన టెండర్ విధానం ఈ సమస్యలను మరింత తీవ్రతరం చేస్తోందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు చెరుకు మల్లయ్య, వేముల ఉమారాణి, గ్రేటర్ హైదరాబాద్ చేనేత ఐక్య వేదిక అధ్యక్షులు ఏలే మహేష్ నేత, దాసరి సుధాకర్, మంత్రి కమలాకర్, చెన్నూరు విజయలక్ష్మి, ఆడేపు నాగేష్, తురాయి రజిని తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో చేనేత కార్మికులు, సంఘ కార్యకర్తలు హాజరై తమ సమస్యలను వెల్లడించారు.

## ఇంటర్మీడియట్ ఫలితాల్లో పెబ్బేర్ ప్రభుత్వ మోడల్ కళాశాల విద్యార్థుల మెరుపు

**పెబ్బేరు, ఏప్రిల్ 12 (నినాదం):** వనపర్తి జిల్లా, పెబ్బేర్ మండలంలోని ప్రభుత్వ మోడల్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలు సాధించారు. వివిధ విభాగాల్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి కళాశాల ప్రతిష్ఠను మరింతగా పెంచారు. గణిత-భౌతిక-రసాయన శాస్త్ర విభాగంలో రెండవ సంవత్సరం టాపర్‌గా ఈ. అనుష 974 మార్కులు సాధించగా, అదే విభాగంలో సాయి కీర్తన 971 మార్కులతో రెండో స్థానంలో నిలిచింది. మొదటి సంవత్సరం టాపర్లుగా వేముల మనోగ్న సాగరి 470లో 459 మార్కులు, బత్తుల రిషిత 454 మార్కులు సాధించారు. జీవశాస్త్ర విభాగంలో మొదటి సంవత్సరం టాపర్లుగా సుకన్య 440లో 426 మార్కులు, హర్షిణి 421 మార్కులు సాధించారు. రెండవ సంవత్సరం టాపర్లలో భీమేశ్వరి 1000లో 989 మార్కులు, ఎం. జ్యోతి 984 మార్కులు సాధించి ప్రతిభ చాటారు. వాణిజ్య విభాగంలో రెండవ సంవత్సరం టాపర్‌గా ఎ.రేవతి 909 మార్కులు సాధించగా, మొదటి సంవత్సరం టాపర్‌గా కె.గాయత్రి 454 మార్కులు పొందింది. ఆర్థిక-గణిత విభాగంలో రెండవ సంవత్సరం టాపర్‌గా బి. గాయత్రి 954 మార్కులు, మొదటి సంవత్సరం టాపర్‌గా టీ.పూర్ణచంద్ 435 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల సహకారం వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు కొనసాగించాలని ఆకాంక్షించారు.

## ఉచిత కంటి శిబిరం

**సిద్దిపేట ఏప్రిల్ 12(నినాదం):** లైన్స్ క్లబ్ ఆఫ్ సిద్దిపేట ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం సిద్దిపేట పట్టణంలోని శ్రీనివాస్ నగర్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. కంటి వైద్యులు డాక్టర్ మమతా రెడ్డి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మందికి వైద్య పరీక్షలు చేసి కంటి అద్దాలు పంపిణీ చేశారు. మందులు పంపిణీ చేయడం చేశారు 40 మంది వివిధ ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ చైర్మన్ లెగిసెట్టి నరసింహులు మాట్లాడుతూ కంటి చూపు బాగుంటేనే జీవితం బాగుంటుంది అన్నారు ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ట్రెజరర్ చందు, పి సురేష్, రాజా బహదూర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి తరుణ్ కుమార్, మల్లికార్జున్ పాల్గొన్నారు.



## ఘనంగా లక్ష్మీనారాయణుని కళ్యాణం



**నిజామాబాద్ ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం):** భూలక్ష్మి మాత మందిరము లో భక్తిశ్రద్ధలతో లక్ష్మీనారాయణ కళ్యాణం నిర్వహించారు. నగరంలోని ముబారక్ నగర్ వి.వి నగర్ కాలనీలో గల భూలక్ష్మి మాత మందిరంలో లక్ష్మీనారాయణ కళ్యాణం ఆదివారం కన్నుల పండుగ గా నిర్వహించారు. భూలక్ష్మి మాత మందిరం 19వ వార్షికోత్సవంలో భాగంగా లక్ష్మీనారాయణ కళ్యాణం నిర్వహించామని ప్రతినిధులు తెలిపారు. ఉదయం 7 గంటలకు గోపూజ, సంకల్పం, కలశగణపతి పూజ, పుణ్యాహ వాచనం, నవగ్రహ, క్షేత్ర పాలక, మాతక, వాస్తు మండల దేవతల ఆవాహనం, మండప అర్చన పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఆవాహిత దేవతల హోమాలు, బలి ప్రదానం, పూర్ణాహుతి, 10:30కు భూమి పూజ చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ అర్చకులు కళ్యాణ్ శర్మ వేద పండితులు రాజశేఖర్ సాయి ఆధ్వర్యంలో కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# పటాన్‌చెరులో నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకి ఘన సన్మాన సభ

**మంత్రుల సమక్షంలో మార్కెట్ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**పటాన్‌చెరు, ఏప్రిల్ 12(నినాదం) :** పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతనంగా ఏర్పాటైన సందర్భంగా, పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు మార్కెట్ ప్రాంగణంలో ఘనంగా సన్మాన సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహ , తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు మరియు భూగర్భ శాస్త్ర శాఖ



మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి , TGIIC చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి , ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతమ్ , మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు , సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని, మార్కెట్ కమిటీ నూతన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించి వారిని ఘనంగా సన్మానించారు. నూతనంగా ఏర్పాటైన మార్కెట్ కమిటీకి శివానందం చైర్మన్‌గా, రాజశేఖర్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కమిటీ సభ్యులుగా బిక్షపతి, మైపాల్, నాగరాజు, నర్సింలు, బాలరాజ్, ఈశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, సతీష్ కుమార్ గౌడ్, ఇమ్రాన్, సునీత, హమీద్, సామయ్య, మల్లయ్య, గోపాల్ రెడ్డి ఉన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**పన్నాల సాత్విక రాష్ట్రంలో 3వ ర్యాంక్ సాధించి సత్తా చాటింది**

**ముడితనపెల్లి అభినవ్, రామిడి అనూష, సిరి చందన మెరుగైన ఫలితాలు**

**మాజీ ఎంపీపీ మలహల్ రావు చేతుల మీదుగా ఘన సన్మానం**

**ప్రభుత్వ కళాశాల విద్యార్థుల విజయాలు హాట్ టాపిక్‌గా మారాయి**



**మల్హర్, ఏప్రిల్ 12 (నినాదం):** ఇంటర్మీడియట్ ఫలితాల్లో మల్హర్ మండలం తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో పన్నాల సాత్విక 470లో 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంక్, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. అదే విభాగంలో ముడితనపెల్లి అభినవ్ 448 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచాడు. సెకండ్ ఇయర్ ఎంపీసీలో రామిడి అనూష 974 మార్కులతో కళాశాల టాపర్‌గా నిలవగా, రామిడి సిరి చందన 971 మార్కులతో ద్వితీయ స్థానం సాధించింది. విద్యార్థుల ఈ విజయాన్ని పురస్కరించుకొని మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు ఆధ్వర్యంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కళాశాల విద్యార్థులు కార్పొరేట్ సంస్థలకు ధీటుగా రాణించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండి స్వామి, ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్, ఆర్ని ఉదయ్ పటేల్, ఎండి అజ్మీత్ అలీ, రామిడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన బాలిక ప్రతిభకు కిరీటం

**ఖమ్మం రీజియన్ టాపర్‌గా తోకల అర్చన**

**ఆర్థిక ఇబ్బందులను జయించి విద్యలో విజేతగా ఆదివాసి ఆణిముత్యం**



**అశ్వాపురం, ఏప్రిల్ 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం బి.జి.కొత్తూరు గ్రామానికి చెందిన గిరిజన బాలిక తోకల అర్చన తన ప్రతిభతో ఖమ్మం రీజియన్ టాపర్‌గా నిలిచి అరుదైన ఘనత సాధించింది. తోకల చంద్రశేఖర్, రాజేశ్వరి దంపతుల ద్వితీయ పుత్రిక అయిన అర్చన, గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో చదువుతూ 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచింది. ఆమె హెచ్‌ఈసీ గ్రూప్‌లో మొత్తం 963 మార్కులు సాధించి ఖమ్మం రీజియన్‌లో అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ సందర్భంగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఒక ప్రకటనలో మాట్లా డుతూ, గిరిజన సంక్షేమ గురుకుల విద్యార్థులు ఈసారి అత్యుత్తమ ఫలితాలు సాధించారని తెలిపారు. అర్చన సాధించిన ఈ విజయం గిరిజన విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని పేర్కొ న్నారు. సాధారణ మధ్యతరగతి కుటుం బం నుంచి వచ్చిన అర్చన, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి కఠోర శ్రమతో ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె సాధించిన ఘనతపై బంధువులు, స్నేహితులు, ఉపాధ్యాయు లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అర్చన విజయం ఉమ్మడి జిల్లా స్థాయిలో గిరిజన విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలిచిందని, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు ఆకాంక్షించారు.

# గిరిజనులను విస్మరిస్తే సహించేది లేదు..

**గిరిజన భక్తుల కానుకల మీద ఉన్న ప్రేమ.. వారి భక్తిపై ఎందుకు లేదో!**

**గిరిజన ఓటర్లతో గెలిచినవారు... వారినే తన్ని తరిమిస్తామంటే సహించేది ఎలా?**

**లైవ్ రాష్ట్ర సమన్వయకర్త జాదవ్ రమేష్ నాయక్**



**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 12(నినాదం) :** లంబాడీ విద్యార్థి సంఘాలు,ప్రజా సంఘాలు,రాజకీయ సంఘాలు,ఉద్యోగ సంఘాల,బా సంఘాల అధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రం లో ఆర్ అండ్ బి అతిథి గృహం ఎదురుగా శాంతి యుత నిరసన దీక్ష కార్యక్రమం చేయడం జరిగింది. డోర్నకల్ నియోజక వర్గం మరిపెడ మండలం మరిపెడ గ్రామం మాకుల తండా లో ఉన్న మాకుల భావసంగ్ బావా, మ్యారమా భవానీ క్షేత్రం లో దేవాదాయ శాఖ లో ఉన్న వివరాల ప్రకారం మ్యారమా యాడి, జగదాంబ మాత,వైష్ణవిదేవి పేరు ను విస్మరించి శ్రీ మారెమ్మ తల్లి గా గోడ పత్రికలను అలాగే ఆహ్వాన పత్రికను తీయడాన్ని నిరసిస్తూ ఈరోజు దీక్ష ను చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో సాధువులు సంతులు లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ కు పూల దండ వేసి దీక్షను మొదలు పెట్టడం జరిగింది.అలాగే సేవాలాల్ సేన డోర్నకల్ ఇంచార్జీ నరేష్ నాయక్ అలాగే లంబాడీల ఐక్య వేదిక డోర్నకల్ నియోజక వర్గ ఇంచార్జీ ప్రవీణ్ నాయక్ దండ వేసి దీక్షను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బహుజన సమాజ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు విజయకాంత్,జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను సంఘీభావం తెలపడం జరిగింది.అలాగే లంబాడీల కుల సంఘాల తరుపున ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గుగులోత్ భీమా నాయక్,అలాగే ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు భూక్య రామ్మూర్తి నాయక్ కూడా సంఘీభావం తెలపడం జరిగింది.విద్యార్థి సంఘాల తరుపున డిఎస్ఎఫ్ఐ రాష్ట్ర కోశాధికారి సూర్య ప్రకాశ్ నాయక్ సంఘీభావం తెలపడం జరిగింది. అలాగే బహుజన సంఘాల ఆధ్వర్యం లో వడ్లకొండ ప్రవీణ్ పాల్గొనడం జరిగింది.మా ఆనవాళ్లను విస్మరించడం సరి అయినది కాదు అని. మా చిన్న తనం నుండి , మా తల్లిదండ్రుల కాలం నుండి,మా తాతల కాలం నుండి ఈ మాకుల క్షేత్రానికి భావసంగ్ మహారాజ్ కొరకు అలాగే మ్యారామా భవాని మొక్కులు చెల్లించడం కోరకు మాత్రమే వచ్చే వారం అలాగే ఇప్పటి వరకు భావసంగ్ మహారాజ్ భక్తులుగా మాత్రమే కొనసాగుతున్నాము అని తెలియ చేశారు.ఇప్పటికీ మా తండా లలో ఉన్న భావసంగ్ మహారాజ్ గుడిలో పూజ లు నిత్యం చేస్తున్నాము అని తెలియ చేశారు.దామోదర్ రెడ్డి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీ సురేందర్ రెడ్డి చెప్పిన విధముగా బంజారాల ఆనవాళ్ళు ఎవరు విస్మరించలేరు. అని మా బాబాయి మాత్రమే ఈ గుడిని నిర్మించారు.అని చెప్పిన విషయాన్ని వారు గుర్తు చేశారు.స్థానికేతరులు అసత్య ప్రచారం అంటూ కొన్ని పత్రికలలో వచ్చిన కథనాలు అందరూ ఖండించారు.అలాగే మ్యారమా భవాని, భావసంగ్ మహారాజ్ లను లంబాడీలకు ఎవరు దూరం చేయలేరు పోయిన జాతర సమయం లో చెప్పిన విషయాలను గుర్తు చేశారు.కొందరు స్వార్థంగా ఆలోచన చేస్తూ గిరిజన భక్తుల కానుకలను కాజేస్తూ... తమ ఆదాయాన్ని పెంచుకుంటున్నారు.వీరి ఆలోచనలు అన్ని ఆలయం ఆదాయం మీద మాత్రమే అని తెలియచేశారు.

# ప్రజాభిమానాన్ని తట్టుకోలేక బీఆర్ఎస్ ఆరోపణల రాజకీయాలు

**కొప్పుల ఆరోపణలు అబద్ధాల పుట్ట**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ఫైర్**



**ధర్మపురి ఏప్రిల్ 12(నినాదం) :** మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు అబద్ధాల పుట్ట అని జగిత్యాల జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్ ఘాటుగా విమర్శిం చారు. ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ గోదావరి నది ఒడ్డునే ఉన్నప్పటికీ ధర్మపురిలో ప్రజలకు తాగునీరు అందించ లేని నేతగా కొప్పుల ఈశ్వర్ పేరు తెచ్చుకున్నారని మండిపడ్డారు.

**మీడియా సమావేశంలో దినేష్ వ్యాఖ్యలు**

ధర్మపురి శాసనసభ్యులు రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌పై కొప్పుల ఈశ్వర్ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని, ఇవి రాజకీయ ప్రయోజనాల కోసం చేస్తున్న ప్రచారమేనని సంగనభట్ల దినేష్ ఆరోపించారు. పదేళ్ల పాలనలో కొప్పుల ఈశ్వర్ చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు బాగా తెలుసని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

**అభివృద్ధి పనులు స్పష్టమైన వాస్తవం**

నేడు ధర్మపురి ప్రతి రంగంలో ముందుకు సాగుతోందని టీయూఎఫ్ఐడీ ద్వారా రూ.15 కోట్ల పనులు పూర్తి కాగా, అమృత్ పథకంలో రూ.22 కోట్లతో మంచినీటి ట్యాంక్ నిర్మాణం జరుగుతోందని తెలిపారు. పలు ప్రాంతాల్లో అదనంగా రూ.2 కోట్లతో బోర్‌వెల్లు తవ్వించి నీటి సమస్యను తగ్గించామని చెప్పారు.

**విద్యా రంగంలో కొత్త దిశ**

యంగ్ ఇండియా స్కూల్‌తో పాటు డిగ్రీ కళాశాల ఏర్పాటు వల్ల విద్యా ర్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందన్న ఉద్దేశంతో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం జరుగు తుందని, డిగ్రీ కళాశాల ప్రారంభానికి సిద్ధమవుతోందని తెలిపారు.

**సమస్యలకు పరిష్కారం... అభివృద్ధికి దిశ**

గత ప్రభుత్వం విద్యుత్ సమస్యను పూర్తిగా విస్మరించిందని అన్నారు.

ధర్మపురి లో సీవరేజ్, పట్టణాభివృద్ధి పనులు చేపట్టడం కోసం చర్యలు వేగవంతమైనాయని తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.4.60 కోట్లతో పనులు చేపట్టగా, రూ.7 కోట్లతో సీవరేజ్ ప్లాంట్, రూ.15 కోట్ల పట్టణాభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు.

**ప్రజల తీర్పే బీఆర్ఎస్‌కు గట్టి చెంపపెట్టు**

సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల ఆధిపత్యంతోనే ఘనవిజయం సాధించామని దినేష్ అన్నారు. ప్రజలు ఇప్పటికీ బీఆర్ఎస్‌ను తిరస్కరిస్తున్నారని పల్లెల్లో స్పష్టంగా కనిపిస్తోందని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన విషయం అందరికీ తెలుసన్నారు.

**సవాల్ విసిరిన దినేష్**

"మా రెండేళ్లు – మీ పదేళ్లు... ప్రజల ముందు చర్చకు సిద్ధం" అంటూ దినేష్ కౌంటర్ ఇచ్చార. బీఆర్ఎస్ ఉనికి కోల్పోతుండటంతోనే కొప్పుల ఈశ్వర్ అసత్య ఆరోపణలకు దిగుతున్నారని కాంగ్రెస్ పాలనను, బీఆర్ఎస్ పాలనతో పోల్చి ప్రజల ముందే చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## అశ్వాపురంలో వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



**అశ్వాపురం, ఏప్రిల్ 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాయం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొదటగా భీమవరం గ్రామంలో కణితి పద్మ--శ్రీను దంపతుల కుమారుడు సాయిరాం మరియు పాయం బాలరాజు-సాయి దంపతుల కుమార్తె కావేరి ప్రధానం వేడుకలో పాల్గొన్నారు. అనంతరం ఎలకలగూడెం గ్రామంలో యేనిక చంద్రకళ-నరసింహారావు దంపతుల కుమారుడు రవీందర్ మరియు త్రివేణి వివాహ వేడుకలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం నూతన వధూవరులకు ఆశీర్వాదాలు అందజేసి, వారికి నూతన వస్త్రాలను కానుకగా ఇచ్చారు. అలాగే వారి కుటుంబ సభ్యులు, బంధువులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, కాకా రాములు, మల్లెల మడుగు గ్రామ శాఖ అధ్యక్షుడు బరాజు సంపత్, తాటి రామా రావు, కలేటి రామకృష్ణ, తాటి భద్రయ్య, తాటి రాము, పాయం వెంకటేశ్వర్లు, ఏనిక వీరస్వామి, బూరక రమేష్ పాల్గొన్నారు.

## మొండికుంటకు మాణిక్యంగా నిలిచిన భీముడి తేజశ్విని రెడ్డి

**ఎస్ఎస్సీ సీజీఎల్ లో విశిష్ట విజయం**

**స్పష్టమైన లక్ష్యం.. నిరంతర శ్రమ.. అచంచల విజయం**

**అశ్వాపురం, ఏప్రిల్ 12 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం మొండికుంట గ్రామానికి చెందిన భీముడి తేజశ్విని రెడ్డి తన అచంచల సంకల్పం, క్రమశిక్షణతో కూడిన కృషితో ( ఎస్ఎస్సీ సీజీఎల్) (స్టాఫ్ సెలక్షన్ కమిషన్ – కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్) పరీక్షలో అద్భుత విజ యాన్ని సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ఆల్ ఇండియా స్థాయిలో 2530వ ర్యాంక్ సాధించడం ద్వారా ఆమె ప్రతిభను చాటుకొని, కేంద్ర ప్రభుత్వ ఆదాయపన్ను శాఖలో ఆఫీస్ సూప రింటెండెంట్‌గా నియామకం పొందడం విశేషం. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి, లక్ష్యసాధనపై పట్టుదల కలిగిన తేజశ్విని రెడ్డి, ప్రతి దశలోనూ తన ప్రతిభను నిరూపించుకుంటూ ముందుకు సాగింది. భీముడి నారాయణ రెడ్డి, లక్ష్మమ్మల మనవరాలు కాగా, భీముడి వెంకట్ రెడ్డి, శైలజల కుమార్తెగా మంచి కుటుంబ విలువల మధ్య పెరిగిన ఆమెకు కుటుంబ మద్దతు కీలక పాత్ర పోషించింది. ఆంధ్రప్రదేశ్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ ఐ టి) లో కెమికల్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేసిన అనంతరం, ప్రభుత్వ సేవలో ప్రవేశించాలని స్పష్టమైన లక్ష్యంతో క్రమబద్ధంగా సన్నద్ధమై ఎస్ఎస్సీ సీజీఎల్‌లో ఈ ప్రతిష్టాత్మక విజయాన్ని అందుకుంది. ఆమె కృషి, సమయపాలన, పట్టుదల యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయి.తన విజయంపై స్పందిస్తూ తేజశ్విని రెడ్డి, "లక్ష్యం స్పష్టంగా ఉంటే దానికి తగ్గ శ్రమ చేస్తే విజయాన్ని ఎవరూ ఆపలేరు. కుటుంబం, గురువుల



ప్రోత్సాహం నాకు బలమయ్యాయి" అని తెలిపారు. ఆమె విజయ గాథ ప్రస్తుత యువతకు స్ఫూర్తినిస్తూ, ఉన్నత లక్ష్యాల వైపు దారితీస్తోంది.ఈ సందర్భంగా మొండికుంట గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తూ తేజశ్విని రెడ్డిని ఘనంగా అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో శిఖరాలను అధిరోహిస్తూ సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.










# ఇంటర్ ఫలితాల్లో విజయ డంకా మోగించిన భాషిత జూనియర్ కళాశాల

**స్టేట్ ర్యాంకులతో సంచలనం**

**హర్షం వ్యక్తం చేసిన కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులకు ఘన సత్కారం**

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం) :** రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఐడిపియల్ క్రాస్ రోడ్ లోని భాషిత జూనియర్ కళాశాల రికార్డు స్థాయి మార్కులతో విజయ డంకా మోగించింది. విద్యా రంగంలో సరికొత్త ప్రమాణాలను పాటిస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు ప్రత్యేక ప్రణాళికతో స్థాపించిన తొలి ఏడాదే భాషిత జూనియర్ కళాశాల ఇంటర్ ఫలితాలలో ప్రభంజనం సృష్టించింది. నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా తమ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని భాషిత జూనియర్ కళాశాల యాజమాన్యం ఆనందం వ్యక్తం చేశారు. అంకితభావం, క్రమశిక్షణతో కూడిన బోధన ఈ విజయానికి నాంది అని కళాశాల విద్యార్థుల ఫలితాలు నిరూపించాయని పేర్కొన్నారు.

**రాష్ట్ర స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించిన టాపర్స్**

ఎం.పి.సి విభాగంలో ప్రియ కేతన సాయి, ఎం. హన్విక్ 464/470 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలవగా, శిల్పిత హిమాని (463), షేక్ దియా (462), అను



మేఘన రెడ్డి (461), చార్విక్ (461) అత్యుత్తమ మార్కులు సాధించారు. బై.పి.సి విభాగంలోనూ దీపికా రాజ్ (433/440), విజయ్ చౌదరి (431), బాలాజీ (428) మార్కులతో తమ మేధస్సును చాటుకున్నారని యాజమాన్యం గర్వంగా తెలిపారు.

**హర్షం వ్యక్తం చేసిన కళాశాల యాజమాన్యం- తల్లిదండ్రులకు ఘన సత్కారం**

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో చారిత్రాత్మక విజయం సాధించిన సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ, కరస్పాండెంట్ తాటిచర్ల శైలజ, డైరెక్టర్ టి. హేమలత పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ స్థాయిలో క్రమశిక్షణతో కూడిన అత్యున్నత ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, స్టేట్ ర్యాంకులు సాధించిన టాపర్స్ తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం వేదికపైకి ఆహ్వానించి, వారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ పిల్లల విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో విలువైనదని యాజమాన్యం ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

**విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు.**

కేవలం అకడమిక్ మార్కులే కాకుండా ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడమే భాషిత జూనియర్ కళాశాల (విద్యాసంస్థ) లక్ష్యమని డైరెక్టర్ టి. హేమలత స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తమ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులను అన్ని రంగాలలో రాణించి వారి జీవిత లక్ష్యాలను చేరుకొనుటకు కావలసిన ప్రోత్సాహాన్ని అందించడమే లక్ష్యంగా ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతామని ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం సిబ్బంది భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సాహాన్ని జరుపుకున్నారు.









# నల్లబెల్లి కేజీబీవీకి ఘన ఫలితాలు

**ఇంటర్‌లో 88% ఉత్తీర్ణత..**

**వివిధ గ్రూపుల్లో విద్యార్థినుల ప్రతిభ ప్రదర్శన**

**నల్లబెల్లి, ఏప్రిల్12 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ) ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశేష ప్రతిభ కనబరచింది. మొత్తం 88 శాతం ఉత్తీర్ణత సాధించి జిల్లాలోనే మంచి ఫలితాలను నమోదు చేసింది. ఈ విషయాన్ని పాఠశాల స్పెషల్ ఆఫీసర్ (ఎస్‌వో) సునీత వెల్లడించారు. సంస్థలో సీ ఈ సీ, ఎం పి హెచ్డబ్ల్యూ గ్రూపుల విద్యార్థినులు అద్భుతంగా రాణించారు. ఫస్ట్ ఇయర్‌లో మొత్తం 44 మంది విద్యార్థినిల్లో 39 మంది ఉత్తీర్ణులయ్యారు. సెకండ్ ఇయర్‌లో 40 మందిలో 35 మంది విజయాన్ని సాధించారు. గ్రూపుల వారీగా చూస్తే సీ ఈ సీ ఫస్ట్ ఇయర్‌లో 94 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, సెకండ్ ఇయర్‌లో 66.67 శాతం ఉత్తీర్ణత నమోదైంది.ఎం పి హెచ్డబ్ల్యూ ఫస్ట్ ఇయర్‌లో 86 శాతం, సెకండ్ ఇయర్‌లో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం విశేషం. వ్యక్తిగత ప్రతిభ పరంగా ఎం పి హెచ్డబ్ల్యూ సెకండ్ ఇయర్‌లో జన్ను హారిక 960 మార్కులతో పాఠశాలలో ప్రథమ స్థానం సాధించగా, బానోతు రుద్రిక 956 మార్కులతో ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. సీ ఈ సీ సెకండ్ ఇయర్‌లో ఏ. రాధిక 764 మార్కులతో మొదటి స్థానం, పి. సాత్విక 698 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు.ఇక ఫస్ట్ ఇయర్‌లో విద్యార్థినులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఎం పి హెచ్డబ్ల్యూ గ్రూపులో జి. అక్షయ 488 మార్కులతో ప్రథమ స్థానం సాధించగా, కె. లాస్య 481 మార్కులతో ద్వితీయ స్థానం పొందారు. సీ ఈ సీ ఫస్ట్ ఇయర్‌లో ఎస్. పురంధేశ్వరి 450 మార్కులతో మొదటి స్థానం, జి. రజిని 395 మార్కులతో రెండో స్థానం సాధించారు. పాఠశాల సాధించిన ఈ ఘన విజయంపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన బాలికలు ప్రతిభతో ముందుకు వస్తుండటం గర్వకారణమని స్థానికులు అభిప్రాయపడ్డారు. విద్యార్థినులకు అందుతున్న నాణ్యమైన విద్య, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని వారు పేర్కొన్నారు.



# దీదీ కోటలో కమల వికాసం సాధ్యమేనా?

**బెంగాల్ పీఠంపై పెరిగిన ఉత్కంఠ**
**సంకీర్ణ శకానికి నాందియా? ఏకపక్ష ఆధిపత్యానికి ఆఖరి పరీక్షా?**
**భారత రాజకీయ భవిష్యత్తును శాసించే ఐదు రాష్ట్రాల ఎన్నికల సమరం**

భారత ప్రజాస్వామ్య చరిత్రలో కొన్ని ఎన్నికలు కేవలం ప్రభుత్వాలను మార్చడానికి మాత్రమే పరిమితం కావు. అవి దేశం వెళ్లే దిశను, రాజకీయ సిద్ధాంతాల బలాబలాలను మరియు భవిష్యత్తు తరాల పాలనా విధానాన్ని నిర్ణయిస్తాయి. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు అటువంటి కీలక ఘట్టానికే సంకేతంగా నిలుస్తున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం మరియు పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు కేవలం ఆయా రాష్ట్రాలకే పరిమితం కాకుండా 2029 సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాదిని వేయనున్నాయి.

2024 లోక్‌సభ తీర్పు తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల తీర్పు దేశరాజకీయాల్లో అత్యంత కీలకమైన మలుపుగా మారింది. ఇది కేవలం ఒక ప్రాంతీయ పోరు కాదు, జాతీయ స్థాయిలో అధికారం ఎటువైపు మొగ్గుతుందో తేల్చే ఒక అగ్నిపరీక్ష.

**మోదీ-షా వ్యూహరచన మరియు నాయకత్వ పటిమ**

ఈ ఐదు రాష్ట్రాల పోరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మరియు హోం మంత్రి అమిత్ షా అత్యంత వ్యూహాత్మకంగా మరియు వ్యక్తిగత ప్రతిష్ఠగా భావిస్తున్నారు.



2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా మెజారిటీ సాధించలేకపోయిన నేపథ్యంలో ఈ రాష్ట్రాల్లో విజయం సాధించడం ద్వారా తమ నాయకత్వ పటిమ తగ్గలేదని నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. దీని కోసం కేంద్ర పాలక పక్షం తన శక్తినంతటినీ ధారపోస్తోంది. డజనుకు పైగా ముఖ్యమంత్రులు, వందలాది మంది పార్లమెంట్ సభ్యులు మరియు వేలాది మంది పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో మోహరించడం ఈ పోరు ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తోంది. ఇది కేవలం అధికారం కోసం జరుగుతున్న పోరాటం మాత్రమే కాదు, మోదీ–షా ద్వయం యొక్క ఎన్నికల వ్యూహరచన సామర్థ్యానికి ఇదొక పెద్ద పరీక్షగా పరిణమించింది.

**తూర్పు భారతంపై పట్టు.. బెంగాల్ మరియు అస్సాం సవాళ్లు**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌ను ఢీకొట్టడం బీజేపీకి పర్వతారోహణ వంటి సవాలుగా మారింది. 2021లో ఓటమి ఎదురైనప్పటికీ బీజేపీ తన పట్టును కోల్పోకుండా ఈసారి వందకు పైగా స్థానాలను సాధించి దీదీ కోటను బద్దలు కొట్టాలని చూస్తోంది. బెంగాల్ రాజకీయాల్లో హింస, సిద్ధాంతపరమైన విభేదాలు మరియు స్థానిక సమస్యల మధ్య బీజేపీ తన జాతీయ అజెండాను ఎంత వరకు ప్రజల్లోకి తీసుకెళ్లగలదన్నది ఇక్కడ ఆసక్తికరం. మరోవైపు అస్సాంలో వరుసగా మూడవసారి విజయం సాధించి ఈశాన్య రాష్ట్రాల్లో తన తిరుగులేని ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని ఎన్‌డీఏ భావిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు బీజేపీకి జాతీయ స్థాయిలో మద్దతును కూడగట్టడంలో మరియు పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**దక్షిణాది కోటల్లో చొరబాటు: ద్రావిడ రాజకీయాల మధ్య పోరు**

బీజేపీకి ఎప్పుడూ ఒక అజేయమైన అడ్డుగోడగా నిలిచే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు మరియు కేరళలపై ఈసారి మునుపెన్నడూ లేని విధంగా దృష్టి సారించారు.

ద్రావిడ సిద్ధాంతాలకు నిలయమైన తమిళనాడులో ఏఐఏడీఎంకేతో బలమైన కూటమి కట్టి ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభావాన్ని తగ్గించాలని గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేరళలో కూడా పాగా వేయడం ద్వారా తనపై ఉన్న ఉత్తరాది పార్టీ అనే ముద్రను చెరిపివేసి నిజమైన జాతీయ ఆధిపత్యాన్ని సాధించాలని బీజేపీ ఆరాటపడుతోంది. కేరళలో కనీసం అర డజను స్థానాలను గెలవడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని వారు కనీస లక్ష్యంగా పెట్టుకున్నారు. దక్షిణాదిలో సాధించే ప్రతి చిన్న విజయం కూడా ఆ పార్టీకి భవిష్యత్తులో కేడర్‌ను విస్తరించుకోవడానికి పెద్ద ఊరటనిస్తుంది.

**సంకీర్ణ రాజకీయాల పునరుద్ధరణ లేదా ఏకఛత్రాధిపత్యం**

ఈ ఎన్నికల తీర్పు ఆధారంగా దేశ రాజకీయ భవిష్యత్తు రెండు భిన్నమైన మార్గాల్లో వెళ్లే అవకాశం ఉంది. ఒకవేళ బీజేపీ ఈ రాష్ట్రాల్లో ఘనవిజయం సాధిస్తే అది 2029 సార్వత్రిక ఎన్నికలకు ఒక విజయ యాత్రలా మారుతుంది. మోదీ అజేయ నాయకత్వంపై నమ్మకం పెరగడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం మరింత శక్తివంతంగా మారుతుంది. ఆర్థిక రంగంలో భారీ సంస్కరణలు, సాంస్కృతిక జాతీయవాదం మరియు కేంద్రీకృత పాలన వైపు దేశం మరింత వేగంగా అడుగులు వేస్తుంది. దీనివల్ల ప్రతిపక్షాలు మరింత బలహీనపడి ప్రాంతీయ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికార యంత్రాంగంపై పట్టు పెరిగి పాలనలో ఒక రకమైన నిర్ణయాత్మక ధోరణి కనిపిస్తుంది.

**తిరుగుబాటు ఫలితాలు మరియు మిత్రపక్షాల ప్రాధాన్యత**

అయితే ఫలితాలు వ్యతిరేకంగా వస్తే అది బీజేపీకి భారీ రాజకీయ నష్టాన్ని కలిగిస్తుంది. 2024లో ఎదురైన స్వల్ప ఎదురుదెబ్బల తర్వాత ఇది రెండో పెద్ద దెబ్బ అవుతుంది. అప్పుడు బీజేపీ తన కేంద్రీకృత నాయకత్వ శైలిని పక్కన పెట్టి సంకీర్ణ రాజకీయాలకు తలొగ్గాల్సి ఉంటుంది. చంద్రబాబు నాయుడు మరియు నితీష్ కుమార్ వంటి మిత్రపక్షాల ప్రాధాన్యత పెరిగి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ప్రాంతీయ ఆకాంక్షలకు ఎక్కువ విలువ ఇవ్వాల్సి వస్తుంది. సిద్ధాంతాల కంటే సంక్షేమ పథకాలు మరియు స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండాగా మారుతాయి. ఇది దేశ రాజకీయాల్లో ఒక కొత్త రకమైన చర్చకు దారితీస్తుంది మరియు అధికార వికేంద్రీకరణ వైపు మొగ్గు చూపుతుంది. రాష్ట్రాల హక్కులు మరియు సమాఖ్య వ్యవస్థపై చర్చ మళ్ళీ తెరపైకి వస్తుంది.

మొత్తానికి 2026 ఎన్నికలు భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే శక్తిని కలిగి ఉన్నాయి. ఇవి కేవలం సీట్ల గణాంకాలు లేదా ఓట్ల శాతానికి సంబంధించినవి కావు. ఇవి దేశం యొక్క భవిష్యత్తు రాజకీయ గమనాన్ని నిర్ణయించే మైలురాళ్లుగా నిలుస్తాయి. మోదీ సారథ్యంలోని బీజేపీ తన ప్రభావాన్ని సుస్థిరం చేసుకుంటుందా లేక ప్రాంతీయ శక్తులు తమ కోటలను కాపాడుకుని కొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతాయా అన్నది ఈ ఫలితాలే తేలుస్తాయి. దేశ ప్రజల తీర్పు ఎలా ఉన్నా అది 2029 వైపు వెళ్లే ప్రయాణంలో అత్యంత కీలకమైన మరియు నిర్ణయాత్మకమైన మలుపుగా చరిత్రలో నిలిచిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల నాడిని పట్టుకోవడంలో ఏ పక్షం విజయం సాధిస్తుందో వేచి చూడాలి. ఈ ఎన్నికల రణం భారత రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టబోతోంది



**వెంక గారి భూమయ్య**
సీనియర్ జర్నలిస్ట్ విశ్లేషణ
9848559863

## తెలంగాణ రైతుల ఉద్యమం...
# తెలంగాణ సాయుధ పోరాటం

**నిజాం రాష్ట్రంలో భాగంగా తెలంగాణ ప్రాంతంలో 1946 నుండి 1951లో రైతుల ఉద్యమాలు ఏర్పడ్డాయి. కమ్యూనిస్టు పార్టీ మార్గదర్శకత్వంలో ఏర్పడిన ఈ తిరుగుబాటులో మధ్య స్థాయి రైతులు చిన్న ఉపాంత రైతులు కౌలు దారులు, భూమిలేని శ్రామికులు పాల్గొన్నారు. నిజాం రాజ్యంలోని దోపిడి స్వభావం గల సామాజిక ఆర్థిక నిర్మితి ప్రభుత్వం యొక్క అణిచివేత పాలన భూస్వాముల అణచివేత వ్యక్తి రూపంలోని బలవంతపు చాకరి తెలంగాణలో రైతుల ఉద్యమం ఆవిర్భవించడానికి కారణాలు.**



భూకమతాలు: భూకమతాలు నమూనాలు భూమిశిస్తూ పద్ధతి కూడా ఈ దోపిడీ వ్యవస్థకు అనుకూలంగా ఉండేది. రాజ్యంలోని భూమి అంతా దివాని ఖల్సా భూములు కల్సా కాని భూములుగా విభజించబడి ఉండేవి. దీవాని లేదా కల్సా భూములు రైతు వారి పద్ధతిలో ప్రభుత్వం యొక్క ప్రత్యక్ష నియంత్రణలో ఉండేవి. కల్సా కాని భూములు అధికారం సర్ఫ్ ఈ కాస్, ఫెస్కర్, వతందార్, జాగిర్దర్, ఇనందార్, వంటి వివిధ రూపాలలో ఉండేవి. కల్సా కాని భూములపై నియంత్రణ జాగీర్దార్లు మత్తేదారుల వంటి భూస్వాములు చెలాయించేవారు. కల్సా భూములు దేశ్ముఖ దేశ్ పాండే, పటేల్, పట్వారిలచే వారసత్వ గ్రామాధికారుల నియంత్రలో ఉండేవి. ఈ భూములలో శ్రామిక ఆచరణలు సాధారణ శ్రామికుల నుంచి బలవంతపు శ్రామికుల వట్టి వరకు వివిధ రకాలుగా ఉండేవి. కొన్ని ప్రాంతాలలో భూస్వాములైన దొరలు బలహీన వర్గాలను జోగిని పద్ధతి బసివిని పద్ధతి వంటి ఇతర రూపాలలో దోపిడీ చేసేవారు. ప్రఖ్యాత సాంఘిక శాస్త్రవేత్త భారీ పావుయర్ తన తెలంగాణ మూవ్మెంట్ గ్రంథంలో రైతుల తిరుగుబాటుకు కారణాలు విశ్లేషించి ఉద్యమం యొక్క డిమాండ్లను వివరించాడు. ఈ అంశాలు భూమిపై హక్కు పత్రాలు నిజమైనవి వాస్తవంగా సాగు చేస్తున్న రైతులకు ఇవ్వడం జాకీర్ దారి వ్యవస్థ రద్దు వెట్టి బలవంతపు చాకిరి నిర్మూలన కౌలు దారుల నుండి నుంచి ఎక్కువ పన్నులు వసూలు చేయడం తగ్గించడం కమ్యూనిస్టు పార్టీ వ్యవసాయ శ్రామికులు చిన్న రైతులు ఉపాంత రైతులు భూమిపై సమిష్టి ఆక్రమణదారులు రక్షిత కౌలు దారులు లను ప్రేరేపించి వ్యవస్థ చేసి నిజాం అతని భూస్వాములకు వ్యతిరేకంగా తిరుగుబాటుకు సారథ్యం వహించింది. ఆ ఉద్యమమే రైతులను ప్రేరేపితలను చేయడానికి దున్నేవాడిదే భూమి నినాదాన్ని ప్రచారం చేసింది. ప్రముఖ నాయకులైన రావి నారాయణరెడ్డి ,బద్దం ఎల్లారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, కమలాదేవి, ముగ్దం మొయినుద్దీన్, దేవులపల్లి వెంకటేశ్వరరావు, మొదలైన వారు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు. మరొకవైపు అణచివేసే నిజాం అతని రజాకార సైన్యం ఈ ఉద్యమాన్ని ప్రతిఘటించింది. భారతదేశానికి 1947లో స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948లో హైదరాబాద్ రాజ్యంలోకి భారతీయ సాయి దళాలు ప్రవేశించాయి. నిజాం ప్రభువు పోలీస్ చర్యకు లొంగిపోయి భారత ప్రభుత్వంతో శాంతి ఒప్పందం చేసుకున్నారు. భారత ప్రభుత్వం కూడా ఈ ఉద్యమాన్ని అణిచివేయడానికి పూనుకున్నది. ఈ ఉద్యమాల ప్రధాన విజయాలను డీఎన్ జనగారే వంటి రచయితలు వర్ణించారు జన గారి తన సోషల్ అర్జన్ సబ్ ది ప్రజెంట్ ఇన్ సర్ సెక్షన్ ఇన్ తెలంగాణ అనే గ్రంథంలో వర్ణించాడు. నల్గొండ ఖమ్మం వరంగల్ కరీంనగర్ జిల్లాలో రైతులు భూమిలేని వారు వేయల ఎకరాల భూమిని ఆక్రమించారు. ఈ ఉద్యమం ఫలితంగా ధాన్యం లెవీ పద్ధతి నిర్మూలన వెట్టి తగ్గడం నాలుగు జిల్లాలలోని జన బహుళయం పెద్ద ఎత్తున రాజకీయ ఏకీకరణ జరిగింది. 1949 నుండి 1954 వరకు వ్యవసాయానికి సంబంధించిన వివిధ ప్రగతిశీల చట్టాలను రూపొందించారు .వీటిలో కొన్ని జాగీర్ అబాల్షన్ రెగ్యులేషన్ యాక్ట్, (1949) హైదరాబాద్ తెనన్సీ అండ్ అగ్రికల్చర్ ల్యాండ్ యాక్ట్ (1950) అగ్రికల్చర్ ల్యాండ్ యాక్ట్ సవరణ (1954) రైతు ఉద్యమాల చరిత్రలో తెలంగాణ రైతుల ఉద్యమం 1946 నుండి 1951 వరకు ఒక మైలురాయిగా సాగింది. ఈ ఉద్యమం అప్పటి ప్రభుత్వం చేపట్టడానికి కోసం కొత్త సామాజిక ఆర్థిక వ్యూహాన్ని అందించింది. భారత దేశంలోని సామాజిక ఉద్యమాలపై విస్తృత పరిశోధన చేసిన ఎం ఎస్ ఏ రావు అభిప్రాయంలో తెలంగాణ రైతుల ఉద్యమం సాంప్రదాయక పంపిణీ వ్యవస్థలో పెను మార్పును తెచ్చిపెట్టింది అనడంలో అతిశయోక్తి లేదు.







**పందిరి శ్రీనివాసులు**
ఎంఏ (జాగ్రఫీ), బీఈడీ, ఎంసీజే (జర్నలిజం),
పీజీ డీసీజే ( జర్నలిజం) ఉస్మానియా యూనివర్సిటీ

# పాప విమోచనానికి వరూధిని ఏకాదశి

వరూధిని ఏకాదశి హిందూ ధర్మంలో పునీతంగా, పవిత్రంగా భావించబడే వ్రతాలలో ఒకటి. ఇది కేవలం ఒక ఉపవాస దినం మాత్రమే కాక, మనిషి ఆత్మను పరిశుద్ధం చేసే పరమ పవిత్ర కార్యం. ఈ సంవత్సరం ఏప్రిల్ 13వ తేదీ సోమవారం నాడు వరూధిని ఏకాదశి సంభవిస్తోంది. ఈ పవిత్ర తిథి హిందూ ధార్మిక చరిత్రలో విశేష ప్రాముఖ్యాన్ని కలిగినదిగా పూరాణాలు పేర్కొంటున్నాయి. పాప విమోచనకు మార్గాన్ని చూపే ఈ రోజు, ఉపవాస వ్రతం, జాగరణ, భక్తితో నారాయణుని ఆరాధన చేస్తే మోక్ష ఫలితాన్ని పొందవచ్చని శ్రద్ధగా విశ్వసించబడుతుంది.

పద్మ పురాణంలో వరూధిని ఏకాదశి వ్రత విశిష్టతను తెలియజేసే ఒక చారిత్రక గాథ ఉంది. ప్రాచీన కాలంలో మాంధాత అనే మహారాజు అరణ్యవాసంలో ఒక దారుణమైన ఘటనను అనుభవిస్తాడు. ఆయన ధ్యానంలో లీనమైనప్పుడు ఒక ఎలుగుబంటి అతని మీద ఆకస్మికంగా దాడి చేస్తుంది. విష్ణువు సుదర్శన చక్రంతో ఆ మృగాన్ని సంహరిస్తాడు కానీ అప్పటికే మాంధాత తన కాలు



కోల్పోతాడు.

ఈ అఘటనకు కారణంగా పూర్వజన్మ కర్మలే అని విష్ణువు తెలియజేస్తాడు. పాప పరిహారానికి వరూధిని ఏకాదశి ఉపవాస వ్రతాన్ని పాటించాలని సూచిస్తాడు. ఆ వ్రతాన్ని నిష్టతో ఆచరించిన మాంధాత తన శరీర సంపూర్ణతను తిరిగి పొందుతాడు. ఈ కథ ద్వారా వరూధిని ఏకాదశి వ్రత ప్రభావాన్ని పురాణం స్పష్టంగా తెలియజేస్తుంది.

'వరూధిని' అనే పదానికి 'రక్షణ కలిగించేవి' అనే అర్థం ఉంది. ఇది అధిక దోషాలను తొలగించడంలో అత్యంత శక్తివంతమైన ఏకాదశిగా పరిగణించ బడుతుంది. బ్రహ్మవైవర్త పురాణం, స్కాంద పురాణం మొదలైన ధార్మిక గ్రంథాలలో ఈ వ్రతానికి విశేషమైన ప్రాముఖ్యతను ఇస్తారు.

వరూధిని ఏకాదశి వ్రతాన్ని పాటించేవారు ముందురోజు (దశమి) సాయంత్రం స్వచ్ఛతతో ఆహారం తీసుకుని, ఏకాదశి రోజంతా ఉపవాసంగా ఉంటారు. భగవంతుని భక్తి పాటలు పాడుతూ, నామస్మరణతో, విష్ణు సహస్రనామ పారాయణ, గీతా పఠనంతో ఆ రోజును గడిపే ప్రాముఖ్యత ఉంది.

ఉపవాసం పూర్తిగా చేయలేనివారు పళ్లు, పాలు వంటి ఫలహారాలతో ఆచరించవచ్చు. ద్వాదశి రోజు సత్కార్యాలు చేయడం, బ్రాహ్మణ భోజనాలు పెట్టడం, దానం చేయడం వ్రతాన్ని పూర్తిగా చేసే భాగాలుగా భావిస్తారు.

వ్రతమున కట్టుబడి ఆచరించిన వారు జన్మ జన్మల పాపాల నుండి విముక్తి పొందుతారు. విష్ణు నామ స్మరణం వల్ల అంతర్గత శుద్ధి కలుగుతుంది. ఈ వ్రతం శారీరక, మానసిక స్వచ్ఛతను కలిగిస్తుందని ఆధునక వైద్యం కొంతవరకు సమర్థిస్తుంది కూడా – ఉపవాసం శరీర శుద్ధికి దోహద పడుతుంది.

నేటి సామాజిక పరిస్థితుల్లో, కాలుష్యం, మానసిక ఆందోళనలు పెరిగిన కాలంలో ఉపవాసం వంటి నియమాలతో శాంతి, శుద్ధి సాధించవచ్చు. తులసి, తీర్థపానాలు, సత్యప్రవర్తన వంటి ధార్మిక సంప్రదాయాలు మానవీయ ధర్మాన్ని బలపరుస్తాయి. వరూధిని ఏకాదశి వ్రతం ద్వారా మనిషి లోతైన శ్రమలు, అన్యాయాలు, అధర్మాలను తొలగించుకునే అవకాశాన్ని పొందుతాడు. ఈ వ్రతాన్ని భక్తితో పాటిస్తూ, పరమాత్మనికి అర్పణగా మార్చుకున్నపుడే నిజమైన వ్రత ఫలితం సార్థకమవుతుంది.

**రామ కిష్టయ్య సంగన భట్ల**
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్ 9440595494

## చట్టసభలో మహిళ అడుగు...
# మానవాభివృద్ధికి ముందడుగు

**జనాభాలో సగం ఆకాశంలో సగం అని మహిళల పట్లనినాదాలు హోరుజోరు పెరిగిందే గానిపురుషులతో పాటుసమాన అభివృద్ధిలోమహిళా లోకం వెనుకబడి ఉంది.**

**మహిళా సంక్షేమం పట్లరాజకీయ పార్టీల మాటలు కోటలు దాటుతున్నాయిరాజకీయాధికారానికిమహిళలను అంటరానివారిగా చూసే పార్టీలదండ్వ వైఖరి మహిళలకు శాపంగా పరిణమించింది.**

రాజకీయ అధికారంలో స్త్రీలకు సమాన వాటా ఇవ్వడంకోసం మహిళా రిజర్వేషన్స్ చట్టంతో పరిపాలనకు న్యాయబద్ధత చేకూరుతుంది విధాన రచనలో ప్రజాహిత కార్యక్రమాల అమలులో నాణ్యత పెరుగుతుంది.

78 సం" రాల స్వతంత్ర భారత్లో కొన్ని రాజకీయ కుటుంబాలకు సంపన్న వర్గాలకే నాయకత్వ అవకాశాలు పరిమితమైనవి. అలాకాకుండా విభిన్న నేపద్యానికి చెందిన సమర్థులకు బాధ్యతా యుతమైన స్థానంలోకి ఎదిగివచ్చేందుకు వీలు కల్పించాలి. అందుకు రిజర్వేషన్స్ ద్వారా మహిళా సాధికార సాధనకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించే పార్టీలు ప్రజాస్వామ్య స్ఫూర్తితో మహిళా రిజర్వేషన్స్ బిల్లును ప్రజాస్వామిక స్ఫూర్తితో వ్యవహరించి మహిళా సాధికారత పట్ల చిత్తశుద్ధినిప్రకటించాలి.

ఇల్లు చక్కదిద్దే చేతులు నేడు దేశాన్ని తీర్చి దిద్దాలి కుటుంబ భారం మోసే చేతులునేడు చట్టాలు చేయాలి.

మహిళలు చట్టసభల గడప దాటాలి అవకాశాల బాటలో నడవాలి. మహిళా రిజర్వేషన్స్ అనేది కేవలం సీటు కాదు ఆత్మగౌరవానికి దక్కిన అధికార పీఠం మహిళలు చట్టసభలకు చేరితే వివక్ష సంకెళ్లు తెగిపోతాయి న్యాయం గొంతుక నినదిస్తుంది. అభివృద్ధి ఊపిరి పోసుకుంటుంది ఆడపిల్లల చదువుకు ఆటంకం ఉండదు. మహిళలకు సత్వర న్యాయం సిద్ధిస్తుందిమహిళ రక్షణకు భయం ఉండదు. సుస్థిర నిర్ణయాలు జరుగుతాయి.

అవినీతి రహిత సమాజం ఏర్పడుతుంది ప్రజాస్వామ్యాన్ని పరిహాసంపాలు చేస్తున్న పురుషాధిక్య సంస్కృతి రూపుమాసి ప్రజా పనులు త్వరిత గతిన పూర్తి అవుతాయి. ఓర్పుసానుభూతితో నిర్ణయాలు తీసుకునే మహిళల సహజ శక్తి సామర్థ్యాలు సమాజ అభివృద్ధికి చోదక శక్తి లవుతాయనిపలు అధ్యయనాలు చాటుతున్నాయి. మహిళా రిజర్వేషన్స్ వల్ల ప్రగతి పురోగతి సమాజ హితం జరిగి భావితరాలకు భాగ్యోదయం సిద్ధిస్తుంది.



చట్టసభల్లో మహిళలరిజర్వేషన్స్ మహిళా రక్షణ విద్యా వైద్య సంక్షేమ మెరుగైనచట్టాలు చేస్తారు. మహిళా ప్రాతినిధ్యం పెరగడం వల్ల ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. లింగ వివక్ష తగ్గి మహిళలుస్వంత నిర్ణయాలుతీసుకునే శక్తి పొందుతారు.

చట్టసభల్లో రిజర్వేషన్స్ తో మహిళా కోటలో సీటుతో పాటు సీటు వెనుక ఉన్న అధికారం రావాలి భర్త / తండ్రి చెప్పినట్లు ఆడే బొమ్మల కాకుండ తన గొంతు తనే వినిపించే బాధ్యత పెరగాలి.

వారసత్వ రాజకీయాల వెలుగులో కాకుండా సామాన్య మహిళలకు సభలో చోటు దక్కాలి. రాజకీయ చైతన్యం ప్రతి గడపకు చేరాలి ముసుగులోఉన్న నాయకత్వం బయటకు రావాలి. మహిళా రిజర్వేషన్లు అంటే కేవలం అవకాశం కాదు. అది ఒక సామాజిక విప్లవం కావాలి.

సమస్యల సుడిగుండంలో ఉన్న మహిళలకు చట్టసభలే ధైర్యాన్నిచ్చే వేదికలు కావాలి.

నిదులకేటాయింపులో వాటా ఉండాలి. నిర్ణయాలు తీసుకోవడంలో మహిళలకు అధికారం ఉండాలి. జనాభాలో సగభాగం సగం అవకాశం అన్న మాటకు అర్థం ఉన్న మహిళలు పాలనలో కూడా సగభాగమై వర్ధిల్లాలి.

అక్షరాలే ఆయుధాలుగా ఆత్మవిశ్వాసమే కవచం కావాలి. అప్పుడే మహిళా సంక్షేమం సంపూర్ణం భారత ప్రజాస్వామ్యం పరిపూర్ణం.

మహిళా ప్రతినిధులు కుటుంబ సభ్యుల భర్త /తండ్రి నీడలో కాకుండా స్వయంగా నిర్ణయాలు తీసుకోవాలి. రాజకీయ నేపథ్యమున్న మహిళలకు కాకుండా సామాన్య మహిళలకు అవకాశం అందాలి. పదవితో పాటు బడ్జెట్ పైపాలనపై అవగాహన నియంత్రణ ఉండాలి.

అట్టడుగున ఉన్న అబలలకు అధికారం దక్కాలి. రిజర్వేషన్స్ ఫలితాలు కొందరికి పరిమితమైతే సామాజిక న్యాయం అన్న మాటకు అర్థం?

కులానికి ఓ కోటా గొడుగు కింద నీడలాబీసీ ఉప కులాల కోటఉండాలి అదే వారికి రక్షణ కవచం రక్షణ కవచం లాగా ఉన్న వారసత్వ రాజకీయాలగోడలు బద్దలు కావాలి.

శ్రమజీవుల ఆడబిడ్డలు చట్టసభల్లో అడుగుపెట్టాలి. జనాభా లెక్కల ప్రాతిపదికన వాటా తేలాలి రావాలి. మార్పుకులగణన సాగాలి. ఎవరి వాటా ఎంతో లెక్కలు తేల్చాలి.

పాలనలో బహుజన మహిళా ప్రాతినిధ్యం పెరగాలి. కోటాలో ఉపకోటా చేర్చినపుడే మహిళా రిజర్వేషన్స్ పరిపూర్ణం. అప్పుడే ప్రజాస్వామ్యం సంపూర్ణం.

మహిళలకు చట్టసభటికెట్ల కేటాయింపులో పంపిణీలో సామాజిక న్యాయ జరగాలిప్రజాస్వామ్యం వెలగాలి.

ఒకరికి చేతిలో అధికారంఇంకొకరి చేతిలో ఆశలు వద్దు అందరికి సమాన గౌరవం సగభాగం వాటా ముద్దు. అపుడే మహిళా రిజర్వేషన్స్ఒక చారిత్రిక విజయం. అపుడే వికసిత్ భారత్ లక్ష్య సాకారం కావాలంటే జనాభాలో సగభాగం ఉన్న మహిళలు పాలన నిర్ణయాల్లో క్రియాశీలక పాత్ర పోషించాలి.

మహిళా రిజర్వేషన్స్ చట్టం వస్తే సరిపోదు చైతన్యం రావాలి. సామాజిక వర్గాల్లో మార్పు రావాలి.

రిజర్వేషన్స్ ఫలాలు కేవలంపైన ఉన్నవారికే కాదు. బహుజన గుమ్మం వరకు చేరాలి. బీసీ ఉప కోటా కోట్లాది మంది మహిళా రాజకీయ ఉనికికి నిదర్శనం. రిజర్వేషన్స్ తరతరాల అణిచివేతకు ముగింపు పలకాలి. అణగారిన వర్గాల ఆత్మగౌరవ జెండా ఎగరాలి.

మహిళలు అలంకార ప్రాయం కాదు చట్టాలు శాసించే చైతన్యకిరణాలు కావాలి. బీసీ ఉప కోటా ఆది సంఖ్య కాదుసకల జనుల సార్వభౌమత్వానికి దారి దీపం కావాలి.

జనాభాకు తగ్గట్లు పాలనలో మహిళలను భాగస్వాములను చేసి దేశాన్ని పీడిస్తున్న పలు వ్యవస్థాగత సామాజిక సమస్యల పరిష్కారానికి ఉద్యమిద్దాం.

(చట్ట సభల్లో స్థానాల సంఖ్యను పెంచి33 శాతం సీట్లు మహిళలకు రిజర్వేషన్స్ చేస్తూ 2029 నుండి దాన్ని అమల్లోకి తెచ్చేందుకు ఉద్దేశించిన సవరణ బిల్లు ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెడుతున్న సందర్భంగా....)

నేదునూరి కనకయ్య అధ్యక్షులు
1)తెలంగాణ ఎకనామిక్ ఫోరం
2)మాజీ ఎన్ ఎస్ ఎస్ అధికారి
3)తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం
4)తెలంగాణ వికాస వేదిక
5) రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపకఅవార్డ్ గ్రహీత
6) ఉత్తమ ఆర్థికవేత్త అవార్డ్ గ్రహీత కరీంనగర్
9440245771

# ఇంటర్ ఫలితాల్లో సత్తాచాటిన నాచారం కాలనీ ఆణిముత్యం

## అభినందనలు తెలిపిన కాలనీవాసులు



**జవహర్‌నగర్, ఏప్రిల్ 12 (నినాదం):** ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్, మొదటి, రెండవ సంవత్సరం ఫలితాల్లో మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ నాచారం ఫైర్ విక్టింగ్ కాలనీకి చెందిన మదనాగారం రోహిత్ ప్రతిభ చాటాడు. జవహర్ నగర్ ఫైర్ విక్టిమ్ కాలనీకి చెందిన మధునాగరం రోహిత్ ఇంటర్మీడియట్ ఫలితాల్లో 1000 మార్కుల గాను 992 మార్కులు సాధించి తన విజయకేతనాన్ని ఎగరవేశాడు. నారాయణ కాలేజీలో (తార్నాక) చదువుతున్న రోహిత్ చదువులో టాపర్‌గా కొనసాగుతున్నాడు. రోహిత్ ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో కూడా గత సంవత్సరం దుందుభి సాధించిన విషయం విధితమే. పేదింటి కుటుంబంలో పుట్టిన ఈ కుర్రాడి ప్రతిభకు నాచారం కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూప్రతిభలో రాణించడం అభినందనీయమని ఇలాగే రోహిత్ చదువులో మరెన్నో విజయ శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డిఎస్ ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతిభ ఏ ఒక్కరి సొంతం కాదని విజ్ఞానం అనే ఒక ఖని వెలికి తీయడమే రోహిత్ పని అని నిరూపించాడన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు రోహిత్ కు వారి కుటుంబానికి అభినందనలు తెలియజేశారు.

# ఇంటర్ ఫలితలలో త్రివిద్య ప్రభంజనం

**అల్వాల్, ఏప్రిల్ 12( నినాదం):** ఇంటర్ 2026 సంవత్సర పరీక్ష ఫలితాలలో త్రివిద్య కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలలో ప్రభంజన సృష్టించారు. మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో సిహెచ్ యశ్వస్తి. పి అనన్య. నిర్మల. ఏ కీర్తన. టీ రిత్విక్ రెడ్డి. శ్రీలేఖ. సీఎం నిక్సన్. ఈ ఆరుగురు విద్యార్థులు 468/470 మార్కులతోపాటు 23 మంది విద్యార్థులు 467 /470 సాధించారు. బైపిసి విభాగంలో ఆషారమని. 438/440 మార్కులు సాధించగా మరో గురు విద్యార్థులు 437/440 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో వి ఆనంద్. తపస్య హాసిని 994/1000 మార్కులతో ఎంపీసీ మరియు బైపీసీ విభాగంలో ఉత్తమ ప్రభంజనం కనబరిచారు. కళాశాల చైర్మన్ శ్రీ పి శ్రీధర్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలలో సాధించిన విద్యార్థులను. బోధన సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల కటోర శ్రమ. క్రమశిక్షణ తో కూడిన బోధన తల్లిదండ్రుల ప్రోత్సాహం తోనే ఈ ఫలితాలు సాధించారని ఇటీవల ప్రకటించిన జాతీయ స్థాయి జేఈఈ ఫలితాలలో కూడా తమ విద్యార్థిని ప్రద్యుమా రెడ్డి.99,9905 పర్సెంటేతో సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానం జాతీయస్థాయిలో మూడవ స్థానంలో నిలిచారని ఆయన తెలిపారు.

# సీఎస్ఈలో ఫాతిమాకు పీహెచ్.డీ.



**పటాన్చెరు, ఏప్రిల్ 12(నినాదం):** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ పరిశోధక విద్యార్థి సయ్యదా ఇమ్రానా ఫాతిమా ఖవాజా జకియుల్లా ఖ్వాద్రి డాక్టరేట్‌కు అర్హత సాధించారు. 'సురక్షిత చిత్ర స్టెగానోగ్రఫీ కోసం ఒక ఉత్పాదక ప్రతికూల నెట్ వర్క్'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. యుగంధర్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. వినూత్న డీప్ లెర్నింగ్ పద్ధతుల ద్వారా సురక్షిత డేటా ప్రసారాన్ని మెరుగుపరచడంపై ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. ప్రస్తుత స్టెగానోగ్రాఫిక్ పద్ధతులలోని కీలక పరిమితులను పరిష్కరిస్తూ, శిక్షణ స్థిరత్వాన్ని పెంచే, ఎంబెడింగ్ సామర్థ్యాన్ని మెరుగుపరిచే, దాగి ఉన్న సమాచారాన్ని విశ్వసనీయంగా వెలికితీసేలా చూసే పటిష్టమైన +ూచీ-ఆధారిత ఫ్రేమ్ వర్కుల శ్రేణిని ఈ అధ్యయనం ప్రతిపాదిస్తుందని వివరించారు. గేమ్ థియరీ, డీప్ కన్వల్యూషనల్ నెట్ వర్కులు, సైకిల్ కన్సిస్టెన్సీ లెర్నింగ్, ఆప్టిమైజేషన్ వ్యూహాలను ఏకీకృతం చేయడం ద్వారా, ఈ పరిశోధన ఇమేజ్ స్టెగానోగ్రఫీ సిస్టమ్ ల భద్రతను, గుర్తించలేనితనాన్ని, ప్రతికూల దాడులు, డేటా నష్టానికి వ్యతిరేకంగా వాటి స్థితిస్థాపకతను గణనీయంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. సాంప్రదాయ పద్ధతులతో పోలిస్తే మెరుగైన దృశ్య నాణ్యత, గుర్తింపును నిరోధించే పటిష్టత, సురక్షితమైన డేటా పునరుద్ధరణ వంటివి ఈ పరిశోధన ఫలితాలలో కనబడుతున్నాయన్నారు. ఇవి మరింత సురక్షితమైన, విశ్వసనీయమైన డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు దోహదపడతాయని తెలిపారు. డాక్టర్ సయ్యదా ఇమ్రానా ఫాతిమా సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# సంగారెడ్డి బైపాస్ రోడ్డు సుందరీకరణ

### 5 ప్రధాన కూడళ్లలో అద్భుతమైన జంక్షన్ల ఏర్పాటు
### ప్రజలకు ఆహ్లాదాన్ని పంచేలా డిజైన్లు ఉండాలి
### హెచ్ఎండీఏ అధికారులకు జగ్గారెడ్డి కీలక ఆదేశాలు

**సంగారెడ్డి ప్రతినిధి, ఏప్రిల్ 12(నినాదం):** సంగారెడ్డి పట్టణ పరిధిలోని బైపాస్ రోడ్డు విస్తరణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. సుమారు 13 కోట్ల రూపాయల వ్యయంతో చేపడుతున్న ఈ రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా, 5 ముఖ్యమైన ప్రాంతాల్లో జంక్షన్లను ఏర్పాటు చేయాలని జగ్గారెడ్డి నిర్ణయించారు. ఇందులో భాగంగా ఐబి అతిథి గృహం నుండి బసవేశ్వర చౌక్ వరకు ఉన్న మార్గంలో ఈ నూతన జంక్షన్లు రూపు దిద్దుకోనున్నాయి. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పరిశీలించిన ఆయన, ఐబి చౌరస్తా, ఆర్డీవో క్యాంప్ ఆఫీస్ ప్రాంతాలను సందర్శించి హెచ్ఎండీఏ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కూడళు కేవలం రాకపోకలకు మాత్రమే పరిమితం కాకుండా, ప్రజలను ఆకర్షించే విధంగా, ఆహ్లాదాన్ని పంచేలా సుందరీకరణ పనులు



చేపట్టాలని సూచించారు. జంక్షన్ల రూపకల్పనలో అత్యాధునిక శైలిని అనుసరించాలని కన్సల్టెన్సీ ప్రతినిధులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎండీఏ అధికారులను హెచ్చరించారు. పట్టణ ప్రవేశ మార్గాలను సుందరంగా తీర్చిదిద్దడం ద్వారా సంగారెడ్డి రూపురేఖలు



మారుతాయని ఆయన పేర్కొన్నారు. రహదారి విస్తరణ పనులను గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ పర్యటనలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ హాఫీజ్ తో పాటు కూన సంతోష్, కిరణ్ గౌడ్, హెచ్ఎండీఏ ఇంజనీర్ వెంకట్, విద్యుత్ శాఖ డీఈ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రికి అభివృద్ధి పనుల వివరాలు అందజేత

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ జోన్ లో ఉన్న ఆరు సర్కిల్లో చేపట్టవలసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పూర్తి వివరాలను ఆదివారం జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు కు కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సైబరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపట్టబోయే అంతర్గత రోడ్లు, పార్కులు, పారిశుద్ధ నిర్వహణ,చెరువుల పునరుద్ధరణ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ జంక్షన్ల ఆధునీకరణ పనులకు సంబంధించి సమగ్ర వివరాలు అందజేశారు. వీటితో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసే అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు (యు జి డి) వేసవికాలం దృష్ట కాలనీలకు నీటి సరఫరాలో అంతరాయం రాకుండా జాగ్రత్తలు తీసుకోవలసిన అంశాలపై మంత్రికి పూర్తిస్థాయి వివరాలు అందజేశారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచేత ఆమోదించబడిన సుమారు 200 కోట్లు అభివృద్ధి కార్యక్రమాలు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంజూరైనప్పటికీ ప్రస్తుతం ఈ పనులు టెండర్ ప్రక్రియలో నిలిచిపోవడం జరిగిందన్నారు. టెండర్ ప్రక్రియను వేగవంతం చేసి ఈ పనులన్నీ వీలైనంత తొందరలో ప్రారంభించి అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని విన్నవించారు. అనంతరం మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందిస్తూ శాఖల వారీగా



చేపట్టవలసిన అభివృద్ధి పనుల గురించి సైబరాబాద్ కార్పొరేషన్ కమిషనర్ సృజన తో మాట్లాడిన మంత్రి ఆ పనులను తొందరలో ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు కూన శ్రీశైలం గౌడ్ కార్యాలయ వర్గాలు అందించిన పత్రిక ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిమ్మీ దేవేందర్, బుచ్చిరెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధికి వేదికలు

# కమ్యూనిటీ హాళ్లు

### ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ రాఘవేంద్ర కాలనీలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధికి వేదికలు కమ్యూనిటీ హాల్లని తెలిపారు. కాలనీ వాసులంతా ఐకమత్యంతో ఉంటూ సమావేశాలు నిర్వహించుకునేందుకు ఈ కమ్యూనిటీ హాళ్లు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతి, జాయింట్ సెక్రటరీ కోటేశ్వర్ రావు, కోశాధికారి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సతీష్, సీనియర్ నాయకులు సంపత్ మాధవ రెడ్డి, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లా గౌడ్, శ్రీకాంత్, తోకల నగేష్, నదీమ్ రాయ్, కాలే గణేష్, మల్లేష్, అరుణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం- మరొకరికి ప్రాణధానం






### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం):** జీహెచ్ఎంసీ కొంపల్లి సర్కిల్ అపర్ణ గ్రీన్ ఎస్కేప్స్ వద్ద కొంపల్లి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు150 మంది డాక్టర్లు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన రక్తదానం మరొకరికి ప్రాణదానం చేయడంతో సమానమని పేర్కొన్నారు. ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన ఈ రక్తం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల బ్లడ్ బ్యాంకులకు సరఫరా చేయడం రక్తం కోసం ఎదురుచూస్తున్న నిరుపేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ దయాళ్ సింగ్, జాయింట్ సెక్రటరీ డాక్టర్ పి. శరత్ చంద్రరావు, సెక్రటరీ పివిఎస్సి హరి కిరణ్, ట్రెజరర్ డాక్టర్ జి. హరి కిరణ్, డాక్టర్ నవీన్ రెడ్డి, డాక్టర్ భాస్కర్ రెడ్డి, డాక్టర్ సురేష్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ

### ప్రజల దాహార్తిని తీర్చడం అభినందనీయం
### భగవాన్ సత్యసాయి సేవాసమితి చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు, ఏప్రిల్ 12(నినాదం):** మానవసేవయే మాధవసేవ అని, వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు శ్రీ భగవాన్ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం పటాన్చెరు బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ప్రశంసించారు. ఆదివారం ఉదయం స్థానిక నాయకులతో కలిసి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్య సాయి బాబా సేవా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో పాటు భక్తి భావాన్ని పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం మార్కెట్ రోడ్డులో మురళి కిరాణా యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సైతం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో




మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామిరెడ్డి, రాజు, రామ్మోహన్ మల్లేష్, అజ్మత్, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# పురాతన వస్తువులను వార్డ్ ఆఫీసులో అందజేయాలి

### శానిటేషన్ సూపర్వైజర్ ప్రభాకర్

**అల్వాల్, ఏప్రిల్ 12 (నినాదం):** పురాతన వస్తువులు బట్టలు ఎలాంటి వస్తువులైన దగ్గర్లోని వార్డ్ ఆఫీసులో అందజేయాలని శానిటేషన్ సుప్రవైజర్ ప్రభాకర్ తెలిపారు. వార్డ్ ఆఫీస్ దగ్గర కలెక్షన్ పాయింట్ ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎలాంటి వస్తువులైన ఇక్కడ అందజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు




# నూతన వధూవరులను ముఖ్యమంత్రి ఆశీర్వాదం



**కొడంగల్, ఏప్రిల్ 12(నినాదం):** యూత్ కాంగ్రెస్ కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు రెడ్డి శ్రీనివాస్ వివాహ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంబడి మంత్రి వాకిటి శ్రీహరి,ఎమ్మెల్యేలు మనోహర్ రెడ్డి, రాజ్ ఠాకూర్, సీనియర్ నాయకుడు శ్రీరాం రెడ్డి తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, శాసనమండలి డిప్యూటీ స్పీకర్ బండ ప్రకాశ్, లతోపాటు ప్రభుత్వ అధికారులు, వివిధ పార్టీల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన కలెక్టర్



**కొడంగల్, ఏప్రిల్12(నినాదం):** కొడంగల్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, హస్నాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో గల ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను పరిశీలించారు. పాఠశాలకు సంబంధించిన మౌళిక సదుపాయాల ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కలెక్టర్ వెంబడి కడ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను చాటిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్

### ఎంపీ ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే కేపీ వివేకానందు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127- రంగారెడ్డి నగర్ డివిజన్ నందానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ఎంపీ ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యాయం అందరికి అందాలి, అదే ప్రజాస్వామ్యానికి ప్రాణం అంటూ ప్రజా స్వామ్య విలువలను చాటిన మహోన్నత వ్యక్తి బాబా సాహెబ్ అంబేద్కర్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మేకల ఎల్లయ్య, జల్ద లక్ష్మీనాథ్, నర్సింగ్ రావు, శ్రీనివాస్ గౌడ్, సత్యనారాయణ, పోచయ్య, ఖాజా మియా, శ్యామ్, డివిజన్ ప్రెసిడెంట్ ఎర్వ శంకరయ్య, కార్తీక్ గౌడ్, నవీన్, తిమ్మయ్య, బాలు నేత,



పాషా భాయ్, గౌస్, యాదిగిరి, అబ్దుల్ ఖాదర్, అల్లావుద్దీన్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులుగా వినోద్ యాదవ్



**మల్కాజిగిరి, ఏప్రిల్ 12 (నినాదం):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు మౌలాలి (186) డివిజన్ సమావేశంను విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్త కమిటీని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం, రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేయాల్సిన పనులపై ప్రణాళికలు రూపొందించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి గతంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లో మరింతగా తీసుకెళ్లాల్సిన అవసరంపై నాయకులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా పని చేయాలని నిర్ణయించారు. అనంతరం మౌలాలి (186) డివిజన్ అధ్యక్షునిగా తిరిగి పోతుల వినోద్ యాదవ్ ని ఎకగ్రీవం గా ఎన్నుకున్నారు. నాయకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం వినోద్ యాదవ్ గారు తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన మైనంపల్లి కి, నాయకులకు, కార్యకర్తలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ మౌలాలి డివిజన్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీనియస్ టాట్ స్కూల్ వార్షికోత్సవం




**అల్వాల్, ఏప్రిల్ 12 (నినాదం):** ఓల్డ్ ఆల్వాల్ లోని జీనియస్ టాట్ వార్షికోత్సవం మరియు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ సాయిబాబా అకాడమిక్ అడ్వైజర్, రామకృష్ణారెడ్డి రిటైర్డ్ హెచ్ఎం, జీనియస్ స్టార్ట్ ప్రిన్సిపల్ బిందు ప్రియా రెడ్డి. చిన్నారుల ఆటపాటలతో ప్రేక్షకులను అలరించారు ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో విశాంక్ ఆర్యన్ అద్భుత ప్రతిభ



**జవహర్ నగర్, ఏప్రిల్ 12 ( నినాదం):** మేడ్చల్ జిల్లా పరిధిలోని కీసర సర్కిల్ దమ్మాయిగూడ కు చెందిన ఇంటర్ ప్రథమ సంవత్సర విద్యార్థి చింతం. విశాంక్ ఆర్యన్ ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. విశాంక్ మోటార్స్ వ్యవస్థాపకులు చింతం స్వప్న భాస్కర్ దంపతుల కుమారుడు విశాంక్ ఆర్యన్ ఇంటర్ ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో 464/470 మార్కులు సాధించాడు. కాలేజ్ టాపర్ గా నిలిచిన విశాంక్ ఆర్యన్ పట్ల 'గురు శిక్షణ కాలేజీ యాజమాన్యంతో పాటు తల్లిదండ్రులు మరియు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

# అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థుల అద్భుత ప్రతిభ

**ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి అత్యుత్తమ మార్కులతో అన్ని విభాగాల్లో మెరుగైన విజయాలు**

**అల్ఫోర్స్ విద్యసంస్థల చైర్మన్ డా. వి. నరేందర్ రెడ్డి**




**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం):** తెలంగాణలో ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అల్ఫోర్స్ జూనియర్ కళాశాలల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో అత్యున్నత మార్కులు సాధించారు. అన్ని విభాగాల్లోనూ అగ్రస్థానాలు దక్కించుకోవడం సంస్థ ప్రతిష్టను మరింత పెంచింది.ద్వితీయ సంవత్సరంలో ఎం.పి.సి విభాగంలో పలువురు విద్యార్థులు 996 మార్కులతో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలిచారు. 995పైగా మార్కులు సాధించిన వారు గణనీయ సంఖ్యలో ఉండగా,990పైగా మార్కులు సాధించిన విద్యార్థులు కూడా అధికంగా ఉన్నారు. బయాలజీ విభాగంలో 995 మార్కులతో విద్యార్థులు అగ్రగాములుగా నిలిచారు. ఎం.ఇ.సి, సి.ఇ.సి విభాగాల్లోనూ 970 పైగా మార్కులతో మంచి ఫలితాలు నమోదయ్యాయి.ప్రథమ సంవత్సరంలో ఎం.పి.సి విభాగంలో 469 మార్కులతో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో మొదటి స్థానాన్ని సాధించారు.బయాలజీ విభాగంలో 439 మార్కులతో పలువురు విద్యార్థులు అగ్రస్థానంలో నిలిచారు.ఇతర విభాగాల్లో కూడా ఉన్నత మార్కులు నమోదు అయ్యాయి.నాణ్యమైన బోధన, పటిష్ట ప్రణాళిక, క్రమబద్ధమైన పర్యవేక్షణతో పాటు విద్యార్థుల నిరంతర కృషి వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని సంస్థ చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి తెలిపారు. ఇటీవల జరిగిన ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో కూడా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని, రాబోయే వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో కూడా ఇదే విజయ పరంపర కొనసాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను అభినందించారు.

# రాయపట్నం చౌరస్తాలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

**ధర్మపురి ఏప్రిల్ 12( నినాదం):** మంచిర్యాల పర్యటనలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్కే.టి. రామారావు కు రాయపట్నం చౌరస్తాలో ధర్మపురి బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. భారీగా తరలివచ్చిన కార్యకర్తలు నినాదాలతో ప్రాంతాన్ని మార్మోగించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు పూలమాలలు వేసి తమ మద్దతు ప్రకటించారు. చౌరస్తా వద్ద కార్యకర్తలు గులాబీ జెండాలతో కేటీఆర్ ను కలవడానికి ఉత్సాహం చూపించారు. పలువురు నేతలు కరచాలనం చేసేందుకు ముందుకు రావడం తో కొంత సమయం రహదారి మార్గం జనసంద్రంగా మారింది.

**జేబుదొంగల చేతివాటం**

అయితే ఈ హడావుడి మధ్య దొంగలు చేతివాటం ప్రదర్శించిన ఘటన కలకలం రేపింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం ధర్మపురికి జహంగీర్‌కు చెందిన రూ.50 వేల నగదు, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డివి రూ.5 వేలు, ఆనంద్ దాస్ శ్రీనివాస్‌వి రూ.6 వేలతో పాటు రాయపట్నం గ్రామానికి చెందిన పలువురు కార్యకర్తల జేబుల్లో నుంచి సుమారు రూ.20 వేల వరకు నగదును దొంగలు చేతివాటం ప్రదర్శించి తస్కరించారు.. ఓవైపు తమ నాయకుడిని చూడటానికి వచ్చిన



కొందరిలో ఆందోళన నెలకొంది. భారీ జనసమ్మర్ధాన్ని ఉపయోగించుకుని దొంగలు ఈ దోపిడీకి పాల్పడ్డారని తెలుస్తోంది.

## మానవత్వం చాటుకున్న మాజీ సింగిల్ విండో చైర్మన్



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం)** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు మోతుకులగూడెం గ్రామంలో వడ్లూరి లక్ష్మి అనే వివాహిత మహిళ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేసిన సింగిల్ విండో మాజీ చైర్మన్ పొనగంటి సంపత్. ఆదివారం మోత్కులగూడెంలో లక్ష్మి మృతి చెందిన విషయం తెలుసుకున్న సంపత్ హుటాహుటిన వారి నివాసానికి చేరుకొని తక్షణ సహాయం కింద 5000 రూపాయలను ఆ కుటుంబానికి అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడంలో సంపత్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటారు. ఈ కార్యక్రమంలో బిట్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో యూనిక్ బాధితుల శంఖారావం

**డబ్బులు తిరిగి వచ్చే వరకు పోరాటం ఆగదు: పూజిత**

**బాధితులను తప్పుదోవ పట్టించే వారిపై కేసులు నమోదు: అంబటి జోజి రెడ్డి హెచ్చరిక**





**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం):** కరీంనగర్‌లోని TNGOs ఫంక్షన్ హాల్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (AIFB) ఆధ్వర్యంలో యూనిక్ బాధితుల కీలక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో బాధితులు, నాయకులు హాజరై తమ సమస్యలను వెల్లడించారు.యూనిక్ బాధితుల ఉద్యమ నాయకురాలు పూజిత తన ప్రసంగంలో బాధితులు ఎదుర్కొంటున్న అన్యాయాన్ని తీవ్రంగా ప్రస్తావించారు. బాధితుల డబ్బులను వెంటనే తిరిగి చెల్లించాలని, ఆలస్యం చేసే విధానాలను పూర్తిగా ఆపాలని, మోసగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు."ప్రతి బాధితుడికి న్యాయం జరిగే వరకు ఈ పోరాటం ఆగదు" అని ఆమె స్పష్టం చేశారు. AIFB సీనియర్ నాయకులు అంబటి జోజిరెడ్డి ఉద్యమానికి బలమైన మద్దతు ప్రకటిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యమాన్ని బాధితులను పక్కదారి పట్టించే వారిపై కేసులు నమోదు చేయిస్తామని, బాధితులకు రక్షణ కవచంలా నిలబడతామని తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారులతో మాట్లాడి బాధితులకు పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. మోసగాళ్లు, సిండికేట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. "బాధితులను మోసం చేసే వారెవరైనా వదిలిపెట్టం" అని ఆయన స్పష్టం చేశారు. ఇతర నాయకులు కూడా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. మాజీ అధ్యక్షుడు ఎర్రం రాజా రెడ్డి బాధితుల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. అడ్వొకేట్ పి. రామారావు బాధితులకు పూర్తి స్థాయి లీగల్ సపోర్ట్ అందిస్తామని, అవసరమైతే కోర్టుల్లో పోరాటం చేస్తామని తెలిపారు. కిరణ్ కుమార్ బాధితుల ఐక్యతను ప్రశంసించగా, సత్యారావు స్థానిక స్థాయిలో పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. సమావేశం చివర్లో బాధితులందరూ న్యాయం సాధించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉద్యమాన్ని విస్తరించాలని పిలుపునిచ్చారు



## "వెంకన్న" అందరినీ చల్లంగా చూడు

**శ్రీ వెంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న**

**కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు**



**కోరుట్ల, ఏప్రిల్ 12 (నినాదం):** కొలిచే భక్తులకు కొంగు బంగారంగా నిలిచే ఏడు కొండల వెంకన్న అందరినీ చల్లంగా చూడుస్వామి అంటూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు వేడుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆదివారం కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గం మల్లాపూర్ మండలం రేగుంట గ్రామ శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవానికి హాజరై వెంకన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకన్న స్వామిని వేడుకున్నారు. రేగుంట గ్రామ అభివృద్ధి పక్షాన ఆలయ అర్చకులు కృష్ణారావును శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రేగుంట గ్రామ సర్పంచ్ ఇట్లా లహరి రాజేష్, ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎంపిటిసి రాజోజి సదానంద చారి, ఏనుగు రాజారెడ్డి, మిట్టపల్లి రాజేశ్వర్ రెడ్డి, బొమ్మన మహేష్, నల్ల రాజేశం, బండారు రామచంద్రం, ముదంపెల్లి శేఖర్, జలంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం రమణీయం సీతారాముల కళ్యాణం..
## సాయి మందిరంలో ఘనంగా స్వామివారి కల్యాణం
## హాజరైన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి..



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం)** జమ్మికుంట పట్టణంలోని శ్రీ సత్య సాయి బాబా ఆలయంలో అట్టహాసంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని శ్రీ సనాతన భాగవత భక్త సమాజం వారిచే 395 వ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవ మూడు రోజుల కార్యక్రమంలో భాగంగా ఆదివారం మొదటి రోజు శ్రీ సీతారామస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా సత్య సాయి మందిరంలో నిర్వహించడం జరిగిందని సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా మొదటిరోజు సీతారామస్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హుజురాబాద్ శాసనసభ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ దిలీప్ పుర ప్రముఖులు తదితర భక్తులు స్వామి వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని దేవతామూర్తులను దర్శించుకున్నారని పేర్కొన్నారు. తదనంతరం ప్రతి ఒక్కరికి వేద బ్రాహ్మణోత్తముల చేత ఆశీర్వచనం తీర్థ ప్రసాద లను అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు పొందిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ఇంటర్ ఫలితాలలో మెరిసిన విలాసాగర్ ఆణిముత్యం

**రాష్ట్రస్థాయి లో ర్యాంకు సాధించిన హర్షవర్ధన్ .. అభినందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సురంజన్**

జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం) : జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన సిరిసేటి హర్షవర్ధన్ ఆదివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో తన సత్తాను చాటారు. రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించి 1000 మార్కులకు గాను 991 సాధించి తన తల్లిదండ్రులు కన్న కలలకు ఊపిరి పోసి అనుకున్న ఫలితాలను సాధించారు. హర్షవర్ధ న్ పదవ తరగతి వరకు వీణవంకలోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలలో చదివి 9.8 జిపిఎ సాధించి తన ప్రతిభను చాటుకున్నారు. అనంతరం నారాయణ కాలేజీలో ఇంటర్మీడియట్ చదివి మొదటి సంవత్సరం రాష్ట్ర స్థాయిలో మూడో ర్యాంకు సాధించి తన సత్తాను చాటారు. బుధవారం విడుదలైన ద్వితీయ సంవత్సరం పరీక్ష ఫలితాలలో 991 మార్కులు సంపాదించి పలువురు విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారు.



తల్లిదండ్రులు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో ఉద్యోగులుగా చేస్తూ తమ పిల్లలను కష్టపడి చదివిస్తుండగా తల్లిదండ్రుల ఆశయాలను గుర్తించి వారు కన్న కలలను నిజం చేస్తూ హర్షవర్ధన్ కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించడం పట్ల గ్రామస్తులు అభినందించారు. భవిష్యత్తులో ఇదే తరహాలో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని పలువురు హర్షవర్ధన్ ను ఆశీర్వదించారు.

**అభినందించిన డాక్టర్ సురంజన్.**

జమ్మికుంట పట్టణంలోని లక్ష్మీనరసింహ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి యజమాని ప్రముఖ వైద్యులు డాక్టర్ సురంజన్ పరీక్ష ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సిరిసేటి హర్షవర్ధన్ ను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తు లో ఇదే ఉత్సాహంతో చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ తన తల్లిదండ్రుల ఆశలను ఆశయాలను నెరవేరుస్తానని ఇదే ఉత్సాహంతో పెద్దల ఆశీర్వాదంతో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ముందుకు కొనసాగుతానని స్పష్టం చేశారు.

## హుజురాబాద్ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో మెరుగైన ప్రతిభ



**హుజురాబాద్ , ఏప్రిల్ 12(నినాదం):** హుజురాబాద్ పట్టణానికి చెందిన విద్యార్థిని నందగిరి మనుశ్రీ రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. ఆదివారం విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో ఆమె అత్యుత్తమ మార్కులు సాధించి స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. హుజురాబాద్‌లోని కాకతీయ కళాశాలలో చదువుతున్న మనుశ్రీ, ఎంపీసి విభాగంలో మొత్తం 468 మార్కులు సాధించి తన ప్రతిభను చాటింది. క్రమశిక్షణతో చదువు పట్ల అంకితభావం,ఉపాధ్యాయుల మార్గదర్శకతతో ఈ ఫలితాలు సాధించానని ఆమె తెలిపింది.మనుశ్రీ తల్లిదండ్రులు నందగిరి శ్రీనివాస్, వనిత దంపతులు కుమార్తె సాధించిన విజయంపై ఆనందం వ్యక్తం చేశారు. తమ కూతురు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది మనుశ్రీ విజయాన్ని అభినందిస్తూ, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కూడా ఆమెను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## ఇందిరమ్మ ఇండ్లతో నెరవేరిన పేదల సొంతింటి కల..

**ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు హాజరైన వొడితల ప్రణవ్...**

**ఏప్రిల్ చివరి వారంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు.**



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం):** సొంతింటి కల అనేది ప్రతి పేదవాడి కల అని అలాంటి కలను కాంగ్రెస్ పార్టీ,రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.ఆదివారం హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలోని హుజూరాబాద్,వీణవంక మండల పరిధిలోని వల్భాపూర్, జమ్మి కుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం, కొత్తపల్లి, ఇల్లంద కుంట మండల పరిధిలోని కనగర్తి, కమలాపూర్ మండల పరిధిలోని లక్ష్మీపూర్,గోపాల్ పూర్ గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల నూతన గృహ ప్రవేశాలకు ప్రణవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. లబ్ధిదారులు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. జీవితంలో ఇళ్లు కట్టుకుంటామా లేదా అని ఆందోళన చెందామని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొదటి దశలోనే మాకు ఇళ్లు మంజూరు చేసిందని మా కలలకు జీవం పోసిన కాంగ్రెస్ పార్టీకి,ఇంచార్జి వొడితల ప్రణవ్ కు ప్రత్యేకంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు అర్హులైన ప్రతి పేదవాడి ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని, ఏప్రిల్ చివరి మాసంలో రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుడుతున్నామని దీని ద్వారా మరింత మంది లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవాలనే కోరిక నెరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని, కౌన్సిలర్లు,ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,మండల, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మైనారిటీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కౌన్సిలర్ రమేష్ కు మాతృ వియోగం...

**పరామర్శించిన నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్**



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం) :**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ మాతృమూర్తి కనకమ్మ ఆదివారం అనారోగ్యంతో మండలంలోని మడిపల్లి గ్రామంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ మడిపల్లి గ్రామానికి చేరుకొని కనకమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కౌన్సిలర్ రమేష్ ను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట లోని పలువురు కౌన్సిలర్లు మడిపల్లి గ్రామ సర్పంచ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెం సారంగపాణి ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో మెరుపులు...

**పీఆర్బీఎం విద్యార్థిని జోనా ఫలాక్ రికార్డ్ మార్కులు**




**మెట్‌పల్లి (కోరుట్ల) ఏప్రిల్ 12 (నినాదం):** ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో కోరుట్ల పట్టణానికి చెందిన పీఆర్బీఎం కళాశాల విద్యార్థిని జోనా ఫలాక్ అద్భుత ప్రతిభ కనబరిచింది. ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ గ్రూపులో 440 మార్కులకు గాను 433 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన సక్సెస్ మీట్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ పోతాని ప్రవీణ్ కుమార్ జోనా ఫలాక్‌ను అభినందించి సన్మానించారు. గత 10 ఏళ్లుగా తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఇది కళాశాలకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.మంచి మార్కులు సాధించి కళాశాల ప్రతిష్టను నిలబెట్టిన విద్యార్థులను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని జోనా ఫలాక్ తెలిపారు. తన విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు కళాశాల సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల దాహార్తి తీర్చడానికే చలివేంద్రాల ఏర్పాటు

**మున్సిపల్ కౌన్సిలర్ శీలం శ్రీనివాస్**



**జమ్మికుంట, ఏప్రిల్ 12 (నినాదం):** ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని బాలవికాస ఆధ్వర్యంలో చలివేంద్రని ఏర్పాటు చేయడం సంతోషకరమని 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ అన్నారు. ఆదివారం27వ వార్డు క్రిష్ణకాలనీలో బాలవికాస ఆధ్వర్యంలో గుల్లి రమ దంపతులచే చలి వేంద్రం ప్రారంభించారు.దీనికి ముఖ్య అతిధి గా 27వ వార్డు కౌన్సిలర్ శీలం శ్రీనివాస్ పాల్గొన్నారు. చలివేంద్రాన్ని వార్డు ప్రజలు వినియోగించుకోవాలని కోరుతూ ఈ చలివేంద్రం ఏర్పాటుకు సహకరించిన గుల్లి రమ దంపతులకు బాల వికాస ప్రతినిధి పబ్బు సులోచన కి, వారి సంస్థకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలు గుల్లి రమ దంపతులు,నీరుపటి పద్మ, మైసా చిలుకమ్మా, శీలం రాజు, జంగిలి రాజు,మైస మహేందర్,బాలవికాస సభ్యురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌స్పైర్ గ్రాండ్ టెస్ట్‌లో అక్షర హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

**రాష్ట్రస్థాయిలో మెరిసిన 7 మంది – ఎక్సలెన్స్ అవార్డులతో ఘన సత్కారం**

**మెట్ పల్లి, ఏప్రిల్ 12 (నినాదం) :** రెండు రోజుల క్రితం వరంగల్‌లో జరిగిన ఇన్‌స్పైర్ ఐఐటీ ౘ నీట్ ఫౌండేషన్ రాష్ట్ర స్థాయి గ్రాండ్ టెస్ట్ ఫలితాల్లో సెంటపల్లి అక్షర హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో సత్తా చాటారు. 2025--26 విద్యా సంవత్సరానికి నిర్వహించిన ఈ పరీక్షల్లో 9వ తరగతి సహా పలు తరగతుల విద్యార్థులు ఒలింపియాడ్ మరియు గ్రాండ్ టెస్ట్‌లలో అత్యధిక మార్కులు సాధించి అగ్రస్థానాలు దక్కించుకున్నారు. వరంగల్‌లోని కాళచి కళాక్షేత్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌స్పైర్ ఐఐటీ ౘ నీట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఇన్‌స్పైర్ ఐఐటీ ఎక్సలెన్స్ అవార్డులతో అక్షర హైస్కూల్‌కు చెందిన ఏడుగురు విద్యార్థులను ఘనంగా సన్మానించారు. వారికి ప్రశంసా పత్రాలు, మెడల్స్ అందజేసి అభినందనలు తెలిపారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఇలాంటి విజయాలకు దారితీసిన అక్షర హైస్కూల్ కరస్పాండెంట్ కొత్తూరి శ్రీనివాస్ గారిని"స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు"తో సత్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర స్థాయి విద్యావేత్తలు, ఇన్‌స్పైర్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల ఈ విజయంపై తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



## ఇంటర్ ఫలితాల్లో ఢిల్లీ కళాశాల విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన

**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం ):** ఆదివారం రోజున విడుదలైన ఇంటర్ ఫలితాలలో ఢిల్లీ జూనియర్ కళాశాల విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరం విద్యార్థి ఎం. అబిత 470లో 468 మార్కులు సాధించగా, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వి. నిర్మత, బి. అక్షయ తలో 1000లో 992 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో నిలిచారు. ఈ సందర్భంగా ఢిల్లీ జూనియర్ కళాశాల, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ అధినేత కొత్త సతీష్ రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రధానాచార్యులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పేదల పెన్నిధి మంత్రి సీతక్క

**రాష్ట్ర పంచాయతీరాజ్ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య**

**ములుగు ప్రతినిధి ఏప్రిల్ 12 (నినాదం):** పేదల పెన్నిధి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య అన్నారు మంత్రి సీతక్క గారు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ గారి ఆదేశాలతో ఆదివారం మంగపేట మండలంలోని అకినేపల్లి మల్లారం గ్రామంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమాన్ని జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా గుమ్మడి సోమయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని నిరుపేద ప్రజానీకానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు గౌరవ మంత్రి సీతక్క గారి సహకారంతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రెండో విడత ఇందిరమ్మ గృహాల మంజూరు కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు అకినేపల్లి మల్లారం వంటి వెనుకబడిన గ్రామాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్టు ఆయన వెల్లడించారు గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో ఎక్కడ ఒక్క ఇంటిని నిర్మించకపోవడం విచారకరమన్నారు తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు మంత్రి సీతక్క అకినేపల్లి మల్లారం గ్రామానికి రూ ముప్పై లక్షలతో ఆరు సిమెంటు రోడ్లను మంజూరు చేసిందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు చెట్టుపల్లి సప్తారాణి రవి జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాం రెడ్డి కాంగ్రెస్ నాయకులు అయ్యోరి యానయ్య ధూళిపాల బాలకృష్ణ కటుకూరు శేషయ్య లక్కీ వెంకన్న గంగినేని శేషగిరి తూడి భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపిన అమరచింత విద్యార్థినులు




**అమరచింత, ఏప్రిల్ 12, (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో అమరచింత మునిసిపాలిటీ కేంద్రానికి చెందిన విద్యార్థినీలు సువర్ణ రాణి, నుజ హాత్ రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. అమరచింతకు చెందిన మహిపాల్ కుమార్తె సువర్ణ రాణి హైదరాబాద్ మియాపూర్ లోని శ్రీ వశిష్ట జూనియర్ కళాశాలలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతోంది. విడుదలైన ఫలితాల్లో సువర్ణ రాణి బైపీసీలో 990/1000 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మెరిసింది. ఇదే పట్టణానికి చెందిన ఖాజా హుస్సేన్ కుమార్తె నుజ హాత్ పాలమూరులోని రిషి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. బైపిసి విభాగంలో984/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచింది. అమరచింతకు చెందిన ఇద్దరు విద్యార్థినీలు అత్యంత ప్రతిభ కనబరచడంతో ప్రజాప్రతినిధులు వివిధ రాజకీయ పార్టీల నాయకులు విద్యాభిమానులు విద్యార్థినిలను అభినందనలతో ముంచెత్తారు.

## రోడ్డు మరమ్మత్తులు చేపించిన సర్పంచ్



**మహాదేవపూర్ ఏప్రిల్ 12, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డు నుండి ఎల్ అండ్ టి రోడ్డు వరకు అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డును గ్రామ సర్పంచ్ చల్ల సమ్మిరెడ్డి మరమ్మత్తులు చేపించారు. వాహనదారులు నానా ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని ఆ రోడ్డు పై ఉన్న మట్టిని జెసిబి ద్వారా తొలగించి బాగు చేయించడంతో గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్న సర్పంచ్ ను వాహనదారులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# ప్రజల వద్దకే మద్యం

**బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్న మరిపెడ షాప్ నిర్వాహకులు**

**పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు**



**డోర్నకల్ /మరిపెడ ఏప్రిల్ 12(నినాదం):** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల గ్రామీణ ప్రాంతాలలో ఏలాగైతే నిత్యవసర సరుకులైన పాలు,కూరగాయలు గ్రామాల్లో తీసుకెళ్లి అమ్ముకుంటున్నారో అలాగే మరిపెడ మండలంలోని కనకదుర్గవైన్స్ షాప్ నిర్వాహకులు కూడా నేరుగా టాటా ఏసీ ఆటోలు, బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలించి సొమ్ము చేసుకుంటే,మాకేమి ఎరుగనట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.గ్రామీణ,తండా లో బెల్ట్ షాపులు జోరుగా నడుస్తుంటే,ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది మాకు ఏమి సంబంధం లేదనట్టుగా ఎక్సైజ్ శాఖ అధికారులు చూస్తూ ఊరు కుంటున్నారు. కానీ తండలలో ఇల్లులు తిరుగుతూ,వ్యవసాయ బావుల చుట్టూ తిరుగుతూ గుడుంబాన్ని పట్టుకోవడంలో మాత్రం అత్యుత్సాహం చూపుతున్న ఎక్సైజ్ శాఖ అధికారులు,మరి బహిరంగంగానే మద్యాన్ని తరలించి సొమ్ము చేసుకుంటున్న వైన్ షాప్ నిర్వాహకులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రశ్నార్థకంగా మారింది. అద్దం షాపుల్లో మద్య అమ్ముతున్న వారిపై కేసులు ఉండదా అనేదే అర్థమవుతుంది.ఎక్సైజ్ శాఖ వారు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే!

## ఇంటర్ ఫలితాల్లో ఆత్మకూర్ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**అమరచింత, ఏప్రిల్ 12, (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం ఫలితాల్లో ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. కళాశాలలో 68 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ సైదులు తెలిపారు. బైపీసీ సెకండియర్ లో గాయత్రి 923/100, ఎంపీసీ సెకండియర్ లో డి జగదీష్ 864/1000 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. అదేవిధంగా పల్లవి సీఈసీలో 941/1000, హెచ్ ఇ సి లో మమత 789/000 మార్కులు సాధించారు . అదేవిధంగా మొదటి సంవత్సరంలో ఎంపీసీ అనిత 383/470 చరణ్ 431/500 గోవర్ధన్ 351/500 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచినట్లు తెలిపారు. ఏవో గ్రూపులో ఉషారాణి 985,000 ఏఈటిలో రాజేష్ 9:38 గ్రూపులో రోహిత్ 875,000 మొదటి సంవత్సరం ఏవో గ్రూపులో 489/100 అనూష సత్యానందన్ 445/500,374/500 మార్కులు సాధించి జిల్లా టాపర్లు గా నిలిచినట్లు తెలిపారు. ఇంటర్మీడియట్ లో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి అంజయ్య, ప్రిన్సిపల్ సైదులు లెక్చరర్స్ భాగ్య వర్ధన్ రెడ్డి విశ్వేశ్వర్ కురుమూర్తి అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో పూల వ్యాపారి మృతి



**అమరచింత, ఏప్రిల్ 12, (నినాదం):** నర్వ మండలం దగ్గర పల్లి గ్రామం వద్ద ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో అమరచింత మండలం పామిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పూల వ్యాపారి వెంకటేష్ మృతి చెందారు. అమరచింత మండల కేంద్రంలో గత 15 సంవత్సరాలుగా వెంకటేష్ పూల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఆదివారం ఉదయం పూలను విక్రయించేందుకు నర్వ మండల కేంద్రంలోని బెక్కరపల్లి గ్రామం దాటుతుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. పూల విక్రయానికి వెళ్తూ వెంకటేష్ మృతి చెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## బైండ్ల కులం పెద్దమనిషిగా కందుకూరి పురుషోత్తం



**మిర్యాలగూడ ఏప్రిల్ 12(నినాదం):** వేములపల్లి మండలం సలు కునూరు గ్రామానికి చెందిన కందుకూరి పురుషోత్తం బైండ్ల కుల పెద్దమనిషిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం వేములపల్లి మండలం సలుకు నూరు గ్రామంలో కుల పెద్ద మనుషుల సమావేశంలో కందుకూరి పురుషోత్తం ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా కందుకూరి పురుషోత్తం మాట్లాడుతూ బైండ్ల కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగించే బైండ్ల వారు గ్రామ దేవతల పండుగలు చేస్తూ గ్రామాలలో బొడ్రాయి మైసమ్మ మారెమ్మ ఎల్లమ్మ గ్రామ దేవతలను పూజించే కులానికి చెందిన బైండ్ల వారికి తగిన గుర్తింపు లభించలేదని ప్రస్తుత ప్రభుత్వంలో బైండ్ల వారిని ప్రత్యేకంగా గుర్తించి సంక్షేమ పథకాలలో తగిన అవకాశాలు కల్పించాలని అన్నారు. గ్రామాలలో బైండ్ల కులం వారికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రత్యేక నిధులను కేటాయించి వారికి కావలసిన పనిముట్లను సబ్సిడీ ద్వారా అందించాలని కోరారు. కార్యక్రమంలో కందుకూరి సుదర్శన్ 5వ వార్డ్ మెంబర్ కందుకూరి వీటీ,వల్లపు దాసు రమేష్, కారంపూడి శ్రీనివాస్,వేణు,శ్యామ్, లక్ష్మి నారాయణ, శ్రవణ్, చంద్రశేఖర్, శ్రీనివాస్, ఆర్ఎంపి శ్రీనివాస్, కే శ్రీను జగదీష్,శ్రీకాంత్, భాను చందర్ భూపాల్,మంజునాథ్, ప్రేమ్ కుమార్, పడిసిరి మధుసూదన్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత

**• మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్**



**చింతపల్లి, ఏప్రిల్ 22(నినాదం):** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధిలో ఆదివారం నిర్వహించిన 108 గరుకు స్తంభాల స్థాపన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన సాయిబాబా ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ లభించాలని ఆకాంక్షించారు. దైవ చింతనతో మనసుకు ప్రశాంతత లభిస్తుందని, జీవితంలో శాంతి, సంతోషాలు పెరుగుతాయని అన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మంచికంటి ధనంజయ, గోశాల నిర్వాహకులు కుంభం పుల్లారెడ్డి, ఆలయ పర్యవేక్షకులు తడకమళ్ల శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎల్లంకి చంద్రశేఖర్, ఉప్పల యాదయ్య, ఎండి. ఖాలేద్, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయంలో చోరీ



**నూతనకల్, ఏప్రిల్ 12 (నినాదం):** బిక్కుమళ్ళ గ్రామంలోని సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం రాత్రి సమయంలో చోరీ జరిగింది. ఉదయం పూజారి పూర్ణాచారి ఆలయానికి వచ్చి చూడగా తలుపులు విరగ్గొట్టి ఉండటంతో ఈ దారుణం వెలుగుచూసింది.సర్పంచ్ రామ సహాయం మమత అనుప్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగి వివరాలు సేకరిస్తున్నారు.అపహరణకు గురైన సొత్తు విలువపై స్పష్టత రావాల్సి ఉంది.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**చింతపల్లి, ఏప్రిల్ 12(నినాదం):** మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన చాట్ల రాములు కుమారుడు పర్వతాలు, నవ్య ల వివాహం మాల్ శ్రీ సాయి ఫంక్షన్ హాల్ ,రత్నాల జంగయ్య ముత్యాలమ్మ ల కుమారుడు వేణు,అపూర్వ ల వివాహం ఎస్ వి ఆర్.ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే, నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ , పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భీల్యా నాయక్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అక్రం యాదవ్, పరమేష్ , నిరంజన్ గౌడ్, రామకృష్ణ,పాండు రంగారావు,మల్లేష్ యాదవ్,గిరి యాదవ్, నర్సింహ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రేస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**విద్యార్థుల విజయం గర్వకారణం**

**రేస్ చైర్మన్ బాణాల వసంత రెడ్డి అభినందనలు**



**కోదాడ,ఏప్రిల్ 12(నినాదం):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల్లో కోదాడ రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. కళాశాలకు చెందిన రెడ్డి శ్రీ తేజన్య ఎంపీసీ విభాగంలో 470కి 468 మార్కులు సాధించి రాష్ట్రంలో మొదటి ర్యాంకు పొందగా, సిహెచ్ యామిని 467 మార్కులతో ద్వితీయ ర్యాంకు సాధించారు.అలాగే ఎన్. మౌనిక, జి. భవ్య శ్రీ, ఆర్. శ్రీనిజా రెడ్డి, జైనబ్‌లు 466 మార్కులు సాధించి ప్రతిభ చాటారు.ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ బాణాల వసంత రెడ్డి విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు మరియు అధ్యాపక బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యార్థుల క్రమశిక్షణ, పట్టుదల, కఠోర శ్రమ వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని అన్నారు.విద్యార్థుల విజయానికి తోడ్పడిన అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఇంటర్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించిన కస్తూర్బా పాఠశాల



**చింతపల్లి, ఏప్రిల్ 12 (నినాదం):** మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో ఇంటర్మీడియట్ స్థాయిలో విశేష ఫలితాలు నమోదయ్యాయి. గత ఏడాది పాఠశాలలో ప్రారంభించిన(2025 - 2026)ఎంపీహెచ్‌డబ్ల్యూ కోర్సులో చేరిన పదిమంది విద్యార్థులందరూ విజయవంతంగా ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచి పేరు తెచ్చారు.విద్యార్థుల్లో ఎస్.కె. సమీరా 486 మార్కులతో ప్రథమ స్థానం సాధించి ప్రతిభ చాటుకుంది. మొదటి సంవత్సరంలోనే నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పాఠశాల నిర్వహణకు గర్వకారణంగా నిలిచిందని స్పెషల్ ఆఫీసర్ శ్రీపతి వాసవి తెలిపారు. ఈ విజయంతో పాఠశాలపై నమ్మకం మరింత పెరిగిందని, రాబోయే విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు కొనసాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో ఎన్ఆర్ఎస్ విద్యార్థుల ప్రభంజనం



**కోదాడ,ఏప్రిల్ 12(నినాదం):** ఆదివారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ పరీక్ష ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన ఎన్ఆర్ఎస్ కాలేజీ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఫస్ట్ ఇయర్ లో వరుసగా 468, 467, 466, 465 మార్కులు సాధించి మార్కులు సాధించి వరుస స్టేట్ ర్యాంకులు సాధించారు. కాలేజ్ కు చెందిన వేముల వెంకట విశాల్ 468 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంక్ సాధించాడు. 467 మార్కులతో డి. చరిష్మా, ఎస్. విమల లు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించాడు. వైష్ణవి 466, అంజనీ 465 లు మార్కులు సాధించారు. బై పీ సీ విభాగంలో వీరు 432 మార్కులు సాధించాడు. సెకండ్ ఇయర్‌లో అమృత సుధా వర్షిణి 988, లక్కం రక్షిత 987, ఎరబోలు శరణ్య 986 మార్కులు సాధించారు. ఇంగ్లీష్ పేపర్ లో 100 మార్కులు సాధించిన విద్యార్థి....ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఇంగ్లీష్ పేపర్ లో కాలేజ్ కి చెందిన ఎస్. విమల 100కు 100 మార్కులు సాధించి రికార్డ్ సృష్టించింది. తొలిసారిగా ఇంగ్లీష్ పేపర్ లో 100 కు 100 మార్కులు సాధించడం తమ కాలేజ్ కు గర్వకారణమని ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి అన్నారు. ఈ ఫలితాల మాదిరిగానే జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్, నీట్ పరీక్షలలో జాతీయ స్థాయి ర్యాంకు లు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ వడ్డే రాజేష్ చౌదరి, డైరెక్టర్ మనోహర్ రెడ్డి, కరస్పాండెంట్ వేణుగోపాల రావు, ప్రిన్సిపాల్ గంధం వెంకటరమణ , పీ ఆర్ వో మల్లికార్జున రావులు ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఆర్టిజన్ , పీస్ రేట్ కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపిన సంఘాలు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 12(నినాదం):** మిర్యాలగూడ విద్యుత్ డివిజన్ పరిధిలోని విద్యుత్ ఆర్టిజన్, పీస్ రేట్ కార్మికుల నిరవధిక సమ్మె ఆదివారం ఐదవ రోజు టివిఎఇ జేఏసీ ఆధ్వర్యంలో సిబ్బంది విధులు బహిష్కరించి విద్యుత్తు డివిజన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎన్. జగదీష్చంద్ర డివిజన్ కార్యదర్శి పులి కృష్ణమూర్తి, జనవిజ్ఞాన వేదిక, సీఐటీయు నాయకులు రమణారెడ్డి, పి. సత్యనారాయణరావులు మాట్లాడుతూ నిరంతరం కష్టించి పని చేసే ఆర్టిజన్ కార్మికులను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని, ఎపిఎస్ఇబి సర్వీస్ రూల్స్ అమలు చేయాలని కోరారు. విద్యుత్ సంస్థలో అన్ని రకాల అర్హతలు కలిగి ఉండి కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని సంస్థలో విలీనం చేయాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ, హాలియా సబ్ డివిజన్ నాయకులు బైరం అశోక్, వల్లంపట్ల మధు, గాలిబ్ సాబ్, ఆనంద్ , లలిత, సరిత పాల్గొన్నారు.

## పేదల సేవే లయన్స్ క్లబ్ లక్ష్యం



**నూతనకల్,ఏప్రిల్ 12 (నినాదం):** పేదల సేవే లయన్స్ క్లబ్ లక్ష్యమని నాగం సుధీర్ రెడ్డి పేర్కొన్నారు.మండల కేంద్రంలో ఆదివారం లయన్స్ క్లబ్ నూతన శాఖను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లయన్స్ క్లబ్ సమాజ సేవలో అగ్రగామి సంస్థగా నిలుస్తుందని,పేద ప్రజలకు సహాయం అందించడం,విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం,ఆరోగ్య కార్యక్రమాలు వంటి సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తోందని తెలిపారు. నూతనంగా ఏర్పడిన క్లబ్ సభ్యులు కూడా అదే దిశగా ముందుకు సాగి,మండల ప్రజలకు ఉపయోగపడే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు.ప్రధాన కార్యదర్శిగా బయ్య రవీందర్ యాదవ్, కోశాధికారిగా మేడిపల్లి శ్రీను, అదేవిధంగా తదితర కమిటీలను ఎన్నుకున్నారు.ఎన్నిక పరిశీలకులుగా ఏలేటి నారాయణరెడ్డి,నాగులు మీరా, సాబాది వెంకటరెడ్డి,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల దాహార్తి తీర్చడానికే చలివేంద్రం



**వలిగొండ, ఏప్రిల్ 12 (నినాదం):** మండల పరిధిలోని చిత్తాపురం వ్యవసాయ మార్కెట్ వద్ద రైతుల దాహార్తిని తీర్చడానికి చీరిక దేవేందర్ రెడ్డి, చీరిక ఉపేందర్ రెడ్డి ల సహకారంతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మని చిత్తాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకట్ రెడ్డి అన్నారు. మార్కెట్ కు వచ్చే రైతులు చలివేంద్రాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చిన్నం స్వామి, మాజీ సర్పంచ్ ఏనుగు అంజిరెడ్డి, కందాడి సోమిరెడ్డి, ఏనుగు రాంరెడ్డి, కీసరి ఉప్పల్ రెడ్డి, కొంతం నవీన్, అరూరి వెంకటయ్య, ఏనుగు శ్రీనివాస్ రెడ్డి, ఆంజనేయులు, శంకర్ రెడ్డి, ఎల్లయ్య, మచ్చగిరి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



**సూర్యాపేట ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం) :** శనివారం ప్రకటించిన ఇంటర్ పరిక్ష ఫలితాలలో జూనియర్ ఇంటర్ ఎంపిసి లో తమ కాలేజి విద్యార్థులు శివాని, పృద్వితేజ 470 మార్కులకు గాను 468 మార్కులు సాదించారని, సింధు 467మార్కులు సాదించిందని ప్రతిభ కాలేజ్ సెక్రటరీ, కరస్పాండెంట్ వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ సత్యం బాబు తెలిపారు. 32 మంది విద్యార్థులు 460 కి పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు. బైపిసి విభాగంలో స్టేట్ ర్యాంక్ 440 మార్కులకు బిందు శ్రీ కి 436 మార్కులు, సందీప్ 435, స్ఫూర్తికి 434 మార్కులు వచ్చాయని చెప్పారు. 105 మంది విద్యార్థులు 400 కి పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపిసి ఫలితాలలో 1000 మార్కులకు గాను కోన సంజన 994 , ప్రణతి, సానియా, ప్రవల్లిక లు 992 మార్కులు సాదించారని వారు తెలిపారు. బైపిసి విభాగంలో కావేటి వైష్ణవి 983, అఖిల 980 మార్కులు వచ్చాయని చెప్పారు. 121 మంది విద్యార్థులు 900 కు పైగా మార్కులు సాదించారని వారు తెలిపారు. ఇంతటి అద్భుతమైన విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు , తల్లిదండ్రులకు, అద్యాపకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆటోడ్రైవర్ కూతురు అద్భుత ప్రతిభ



**కోదాడ,ఏప్రిల్ 12 (నినాదం):** అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ షరీఫ్ కుమార్తె షేక్ నౌషీన్ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో సత్తా చాటింది. ఖమ్మంలో ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న ఆమె 1000 మార్కులకు గాను 993 మార్కులు సాధించి అందరి ప్రశంసలను అందుకుంది. తండ్రి కష్టాన్ని అర్థం చేసుకుని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కృషితో ముందుకు సాగిన నౌషీన్ ఈ విజయాన్ని సాధించడం విశేషం. ఆమె పట్టుదల, శ్రమకు గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో ఇంకా ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆశిస్తున్నారు.

# తెలంగాణ ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య ప్రభంజనం

## స్టేట్ టాపర్లుగా నిలిచిన విద్యార్థులు


K. JYOSHNA
H.T.NO. 2643200764
997 / 1000 Marks
Sr. BiPC


P. PRIYALAXMI
H.T.NO. 2614320842O
996 / 1000 Marks
Sr. MPC


GYAJANGI VISHVATEJ
H.T.NO. 2658102041
469 / 470 Marks
Jr. MPC


RISHAYU MAITI
H.T.NO. 2658102031
469 / 470 Marks
Jr. MPC

**హైదరాబాద్, ఏప్రిల్ 12(నినాదం) :** నేడు విడుదలైన తెలంగాణ ఇంటర్మీడియట్ 2026 ఫలితాల్లో శ్రీచైతన్య విద్యాసంస్థలు అద్భుత విజయాలను నమోదు చేశాయి. సీనియర్ జూనియర్ ఇంటర్ ఫలితాల్లో ఆ సంస్థ విద్యార్థులు స్టేట్ టాపర్లుగా నిలిచి తమ ఆధిపత్యాన్ని చాటుకు న్నారు. ముఖ్యంగా సీనియర్ ఇంటర్ వీుజ విభాగంలో 996 మార్కులతో దీఅూజ విభా గంలో 997 మార్కులతో శ్రీచైతన్య విద్యార్థులు స్టేట్ టాప్ మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ విషయానికి వస్తే, MPC విభాగంలో 469 మార్కులతో ఇద్దరు విద్యార్థులు టాపర్లుగా నిలవగా, BiPC విభాగంలో 438 మార్కులతో ఏకంగా 83 మంది విద్యార్థులు స్టేట్ టాప్ మార్కులు కైవసం చేసుకు న్నారు. వివరాల్లోకి వెళ్తే, జూనియర్ ఇంటర్ MPCలో 470 మార్కు లకు గాను 469 మార్కులతో ఇద్దరు, 468 పైన 147 మంది, 460 మార్కుల పైన దాదాపు 4497 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. జూనియర్ BiPCలో కూడా 400 కంటే ఎక్కువ మార్కులు 4941 మందికి రావడం విశేషం. సీనియర్ ఇంటర్లో 1000 మార్కులకు గాను 997 మార్కులతో పాటు 990 కంటే ఎక్కువ మార్కులు 759 మంది విద్యార్థులు సాధించి రికార్డు సృష్టిం చారు. ఈ సందర్భంగా శ్రీచైతన్య అకడమిక్ డైరెక్టర్ సుష్మ చొప్పన మాట్లాడుతూ.. జేఈఈ మెయిన్ (JEE MAIN) 2026 సెషన్ 1 ు 2 ఫలితాల్లో ఇప్పటికే 300 కి 300 మార్కులు సాధించిన ఇద్దరు తెలుగు విద్యార్థులు శ్రీచైతన్య వారేనని గుర్తుచేశారు. పటిష్టమైన ప్రణాళిక, నిష్ణాతులైన అధ్యాపకుల శిక్షణ వల్లే ఇంటర్ ఫలితాల్లోనే కాకుండా రాబోయే ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో కూడా తమ విద్యార్థులు నంబర్ వన్ ర్యాంకులు సాధిస్తారని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారికి సహకరించిన తల్లిదండ్రులను మరియు అధ్యాపక బృందాన్ని ఆమె అభినందించారు.






# రెనే హాస్పిటల్‌లో రోబోటిక్ మోకాలి మార్పిడి చికిత్స ప్రారంభం

**కేటీఆర్ చేతుల మీదుగా యంత్రం**
**ఆవిష్కరణ, లక్కీ డ్రా ద్వారా 15 మందికి ఉచిత శస్త్రచికిత్స**





**కరీంనగర్, ఏప్రిల్ 12(నినాదం) :** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రెనే హాస్పిటల్‌లో ఉత్తర తెలంగాణలోనే తొలిసారిగా రోబోటిక్ మోకాలి కీలు మార్పిడి చికిత్సను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రారంభించారు. ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో సుమారు ఐదు కోట్ల రూపాయల విలువైన అత్యాధునిక రోబోటిక్ శస్త్రచికిత్స యంత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాస్థాయిలోనే ఆధునిక వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకువచ్చిన రెనే హాస్పిటల్ చైర్మన్ ప్రొఫెసర్ డా. బంగారి స్వామి మరియు డా. రజనీ ప్రియదర్శిని సేవలను అభినందించారు. చైర్మన్ డా. బంగారి స్వామి మాట్లాడుతూ, తమ తల్లిదండ్రుల స్మారకార్థం ప్రతి సంవత్సరం సుమారు యాభై లక్షల రూపాయల విలువైన శస్త్రచికిత్సలను ఉచితంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సేవా కార్యక్రమాలను కొనసాగించడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఉచిత మోకాలి మార్పిడి శస్త్రచికిత్సల కోసం నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమంలో సుమారు 180 మంది నమోదు చేసుకోగా, అందులో నుంచి 15 మందిని ఎంపిక చేశారు. వారికి నెలరోజుల్లో పూర్తిగా ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మిగతా వారికి తక్కువ ఖర్చుతో చికిత్స అందించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మున్సిపల్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణా రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షులు పొన్నం అనిల్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, రఘువీర్ సింగ్, మాజీ మున్సిపల్ మేయర్ రవీందర్ సింగ్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవి వర్మ, కరీంనగర్ కార్పొరేటర్లు సరిల్ల రాజ కుమారి ప్రసాద్, సోమిడి వేణు, బండారి వేణు, కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రెహమాన్, పీస్ కమిటీ మెంబర్ అబ్దుల్ గఫార్ లయన్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ బాధ్యులు జనార్ధన్ రెడ్డి, తుమ్మల రమేష్ రెడ్డి, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు బోయినపల్లి నర్సింగ రావు, లయన్స్ క్లబ్ నాయకులు కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, మహేందర్, సురేందర్, కరీంనగర్ ఐఎంఏ ప్రెసిడెంట్ డా.ఆకుల శైలజ, సెక్రటరీ డా.మహేష్ బాబు, తానా ప్రెసిడెంట్ డా.అనమల్ల నరేష్, సెక్రటరీ డా.వంశీధర్ రెడ్డి , వైద్యులు డా.మహేష్ రావు డా.నిఖిల్ లక్ష్మణ్, డా.కృష్ణా రెడ్డి, డా.సంధానం, డా. తులసీరాం, డా.శ్రీనివాస్, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్ లతో వాలిస్ కంపెనీ ప్రతినిధులు భాస్కర్, సంతోష్ లతో పాటు హాస్పిటల్ సిబ్బంది, పేషెంట్లు పాల్గొన్నారు.

# జాగృతి కళాశాల విద్యార్థుల విజయ దుందుభి





**సాధారణ విద్యార్థులను టాపర్లుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం**
**కళాశాల ప్రిన్సిపల్ అంబటి వినోద్ కుమార్**



**వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 12 (నినాదం) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని జాగృతి జూనియర్ కళాశాల విద్యార్థులు 2026 ఐపీఈ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో సంచలనం సృష్టించారు. 1000 మార్కులకు గాను సెకండ్ ఇయర్ బైపిసిలో హెచ్. అనుష్క 994, ఎన్.అర్చన 993 అత్యుత్తమ మార్కులు సాధించి తమ ప్రతిభను కనబరిచారు. ఎంపీసీ విభాగంలో కె. అపూర్వ, త్యాగరాజులు 992 మార్కులతో విజయ దుందుభి మోగించారు. బి.ఇందు 991, పి. లావణ్య 990, సెకండ్ ఇయర్ ఎంపీసీలో యశ్వంత్ 965, ద్వితీయ సంవత్సరం సీఈసీలో ఎం.శ్రీలత 954, ఫస్ట్ ఇయర్ బైపీసీలో ఉజ్మా హాజారా 440 కి గాను 438 మార్కులు సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఎం.హరీష, ఎస్.స్వప్న 437, ఎం.అశ్విని 435 సాధించారు. ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో 470 మార్కులకు గాను కే. హేమలత 466, ఎస్. గాయత్రి 466, ఏ.సాయి చరణ్ తేజ 465 లతో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. కేవలం ఐపీఈ మాత్రమే కాకుండా, జేఈఈ మెయిన్స్ సెషన్-1లో చైతన్య 91.69 పర్సెంటేజ్ తో కార్పొరేట్ కళాశాలలకు దీటుగా రాణించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్, యాజమాన్య సభ్యులు భాస్కర్, శ్యాం కుమా ర్, సత్యనారాయణ లు విద్యార్థులను శాలువాలతో ఘనంగా సత్క రించి, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ అంబటి వినోద్ కుమార్ మాట్లాడుతూ సాధారణ విద్యార్థులను సైతం స్టేట్ టాపర్లుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని చెప్పారు. జేఈఈ, నీట్, ఎంసెట్ కోచింగ్ లోను మేటి అని నిరూపించుకున్న ఏకైక కళాశాల జాగృతి అని చెప్పారు. కార్పొరేట్ స్థాయి మార్కులతో స్టేట్ ర్యాంకులు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఫస్ట్ ర్యాంకులను సాధిస్తూ ఉమ్మడి జిల్లాలో సంచనాలు సృష్టిస్తున్న ఏకైక కళాశాల జాగృతి అని తెలుపుటకు ఎంతో సంతోషిస్తున్నామని ఆయన చెప్పారు

N NADAM CINEMA

# టాలీవుడ్ కోడలిగా మృణాల్ ఠాకూర్

**అల్లు అరవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు**



టాలీవుడ్ సీనియర్ ప్రొడ్యూసర్, గీతా ఆర్ట్స్ అధినేత అల్లు అరవింద్ తనదైన శైలిలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. స్టార్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ ప్రతిభను కొనియాడుతూనే, ఆమె వ్యక్తిగత జీవితంపై ఆయన చేసిన సరదా కామెంట్స్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మృణాల్ ఠాకూర్ నటనపై అల్లు అరవింద్ ప్రశంసల వర్షం కురిపించారు. "మృణాల్ చాలా గొప్ప నటి. తన నటనతో అతి తక్కువ కాలంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంది. సీతారామం సినిమాతో తనేంటో నిరూపించుకుంది. తెలుగు ప్రేక్షకుల గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించు కుంది." అని ఆయన పేర్కొన్నారు.

**మృణాల్‌కు దీవెనలు..**

ఈ సందర్భంగా అల్లు అరవింద్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని గుర్తుచేశారు. గతంలో నేను ఒక హీరోయిన్‌ను మనస్ఫూర్తిగా దీవించాను. ఆ తర్వాత ఆమె మా వరుణ్ తేజ్‌ను పెళ్లి చేసుకుని మా ఇంటి కోడలైంది (లావణ్య త్రిపాఠి). ఇప్పుడు మృణాల్‌ను కూడా అలాగే దీవిస్తున్నాను. నువ్వు చక్కగా తెలుగు సినిమాలు చేస్తూనే, ఇక్కడే ఒక మంచి వాడిని చూసుకుని పెళ్లి చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లోనే సెటిల్ అవ్వాలని కోరుకుంటున్నాను" అని సరదాగా ఆకాంక్షించారు. ప్రస్తుతం ఈ సరదా కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

# చిరంజీవి గారు చెప్పిన వినలేదు..

**దాంతో సినిమా రిజల్ట్ అలా అయింది**



ప్రముఖ నిర్మాత మరియు డిస్ట్రిబ్యూటర్ అయిన దిల్ రాజు కొంత కాలం క్రితం ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో చిరంజీవి గారు స్టార్ హీరో కావడానికి అసలు కారణం ఏమిటి, ఆయన స్టోరీ సెలక్షన్ ఏ రేంజ్‌లో ఉంటుందో, అలాగే ఆయన చెప్పిన మాట వినకపోవడం వల్ల తనకు ఎదురైన ఒక చేదు అనుభవం గురించి క్లియర్‌గా వివరించారు. దిల్ రాజు మాట్లాడుతూ... "మగధీర సినిమా పూర్తి అయిన తర్వాత చరణ్‌తో సినిమా చేయాలని అనుకున్నాను. అందులో భాగంగా 'జోష్' కథను మొదట రామ్ చరణ్‌కి వినిపించాను. ఆయన 'బాగానే ఉంది, నాన్న గారికి చెప్పండి' అన్నారు. తర్వాత చిరంజీవి గారికి ఆ కథను వినిపించాను. విన్న ఆయన 'కాస్త టైం ఇవ్వండి, తర్వాత చెబుతాను' అన్నారు. కొన్ని రోజుల చిరంజీవి గారు నాకు ఫోన్ చేసి, 'కథ బాగానే ఉంది.

# అనంత లోకాలకు ఆశా భోస్లే సుస్వరం

**(ప్రముఖ బాలీవుడ్ నేపథ్య గాయని "ఆశా భోస్లే మరణం" సందర్భంగా అక్షత నివాళి)**





ఆరు దశాబ్దాల పాటు బాలీవుడ్ గాయనిగా చెరగని ముద్ర వేసిన ఆశా భోస్లే ఇక లేరు అనే వార్త సంగీత ప్రేమికుల హృదయాలను కలిచివేస్తున్నది. 1950వ దశకంలో ప్రారంభంపైన ఆమె స్వర ప్రస్థానంలో దాదాపు 1200ల హిందీ సినిమా పాటలను మృదు మధురంగా ఆలపించి సంగీత విద్వాంసులను సహితం నివ్వెర పరిచిన నేపథ్య గాయని తీవ్ర అనారోగ్యంతో నేడు ముంబాయి ఆసుపత్రిలో తన 92వ ఏట (12 ఏప్రిల్ 2026 రోజున) తుది శ్వాస విడవడం అత్యంత విచారకరం. భారత రత్న లతా మంగేష్కర్‌కు సోదరి అయిన ఆశా మంగేష్కర్ (భోస్లే) 08 సెప్టెంబర్ 1933 రోజున ముంబాయి సంస్థానం, సాంగ్లీ సమీపాన గోర్ అనే కుగ్రామానికి చెందిన సంగీత కుటుంబంలో జన్మించారు. ఆశలకు 9 ఏండ్లు ఉన్నపుడు తండ్రి మరణించడంతో కుటుంబం పూణే నుంచి కొల్హాపురీ, ఆ తర్వాత ముంబైకి మారింది.

**కష్టాలతో కూడిన ఆశా మంగేష్కర్ వ్యక్తిగత, కుటుంబ జీవితం :**

16 ఏండ్ల వయస్సులో ఆశా మంగేష్కర్, తన వ్యక్తిగత కార్యదర్శి అయిన 31 ఏండ్ల గణపత్రావ్ భోస్లేను ప్రేమ వివాహమాడి ఆశా భోస్లేగా మారిపోయారు. భర్త, అత్తమామల వేధింపులతో మూడో బిడ్డ గర్భంలో ఉన్నప్పుడే ఇద్దరు పిల్లలతో కలిసి పుట్టింటికి చేరింది. సినిమా గీతాలు, పాప్ సంగీత స్వరాలు, గజల్స్, భారతీయ సంప్రదాయ సంగీతం, జానపదాలు, ఖవ్వాలీ, భజన పాటలను అవలీలగా పాడి ప్రేక్షకులను మెప్పించారు. ఆశా మంగేష్కర్ తండ్రి నటుడు, గాయకుడు కాగా తల్లి శేవంతి మంగేష్కర్‌ల శిక్షణలో సంగీత రాగాల మధ్య బాల్యం గడవడం వల్ల చిన్న నాటి నుంచే సంగీత రాగాలను వినుకుంటూ ఎదిగారు. ఆశా మంగేష్కర్‌కు లతా మంగేష్కర్, ఉషా మంగేష్కర్, మీనా ఖాదికర్ సోదరీమణులతో పాటు సోదరుడు హృదయనాథ్ మంగేష్కర్ కూడా తోబుట్టువులుగా ఉన్నారు.

**ఫిలిం ఫేర్ నుంచి దాదా సాహెబ్ పాల్కే, పద్మ విభూషన్ వరకు మరెన్నో పురస్కారాలు :**

ఆశా భోస్లే గాత్రానికి ప్రేక్షకులు ఫిదా అయ్యేవారు. ఆమె నేపథ్య గాయనిగా అనేక పురస్కారాలను స్వీకరించారు. ఏడు సార్లు ఫిలిం ఫేర్ అవార్డులు పొందగా, 18 సార్లు నామినేట్ అయ్యారు. అదే క్రమంలో ఫిలిం ఫేర్ జీవనసాఫల్య పురస్కారం, రెండు జాతీయ ఫిలిం అవార్డులు, ఐఐఎఫ్ఏ ఉత్తమ మహిళా నేపథ్య గాయని అవార్డు, నైటింగేల్ ఆఫ్ ఆసియా, లతా మంగేష్కర్ అవార్డులు పొందారు. వీటితో పాటు స్క్రీన్ వీడియో అవార్డు, ఎమ్టీవి అవార్డు, ఛానల్ వి అవార్డు, దయావతీ మోదీ అవార్డు, సింగర్ ఆఫ్ ది మిలినియం అవార్డు, జీ గోల్డ్ బాలీవుడ్ అవార్డు, బిబిసి జీవన సాఫల్య పురస్కారాలు పొందారు. ఇవే కాకుండా లివింగ్ లెజెండ్స్ అవార్డు, స్వరాలయ యేసుదాసు అవార్డు, బంగబీ భూషన్ అవార్డు, సామ్సుయి మూవీ అవార్డు, హాల్‌లఆఫ్ ది ఫేమ్ జీ సినీ స్పెషల్ అవార్డు, 17 మహారాష్ట్ర అవార్డులు లాంటి మరెన్నో పురస్కారాలు ఆమెను వరించి మురిసి పోయాయి. దాదా సాహెబ్ పాల్కే అవార్డు, పద్మ విభూషన్, మహారాష్ట్ర భూషన్ లాంటి ప్రత్యేక పురస్కారాలను పొందిన ఆశా భోస్లే గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్నారు. యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ పొందిన ఆశా సంగీత చరిత్రలో అత్యధిక రికార్డులు నమోదు చేసిన కళాకారిణిగా అధిక గుర్తింపును పొందారు.

**మత్తెక్కించే కంఠ స్వరం ఆశా స్వంతం :**

పియా తూ అబ్ తో ఆజా, దమ్ మరో దమ్, చురాలియా హై తుమ్నే, సే మేరా దిల్ లాంటి పాటలు ఆమె స్వరానికి విలక్షణ గుర్తింపును తెచ్చాయి. 90వ దశాబ్దంలో రంగీలా చిత్రంతో కుర్రకారును ఉర్రూతలూగించి సంగీత సామ్రాజ్ఞిగా కీర్తి గడించారు. లెజెండ్రా సింగర్ ఆశా భోస్లే ఇక లేరు అనే వార్త మింగుడు పడడం లేదు. సంగీత సంచలనం ఆశా భోస్లే అస్తమయంతో బాలీవుడ్ స్వరం మూగబోయింది. ఆశా స్వర ప్రస్థానం నేటి యువ గాయకులకు సంగీత పాఠంగా నిలుస్తుంది. ఆమె జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం. మత్తును కలిగించే ఆమె స్వరం వినే వారి శరీరంలో కదలికలను తెస్తుందనడంలో అతిశయోక్తి లేదు. ఆమె మధుర స్వరం భారతీయ సినిమాకు ప్రాణంగా నిలిచి, కోట్లాది హృదయాలను తాకింది. తరతరాలు నిలిచిపోయే జ్ఞాపకాలను వదిలి వెళ్లారు. లెక్కలేనన్ని భావోద్వేగాలను పలికించిన ఆశా సినీ పరిశ్రమలో ఒక మూల స్తంభంగా నిలిచారు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**
**9949700037**

# జాలి డ్రెస్‌లో కుర్రాళ్ల మతులు పోగొడుతున్న హాట్ బ్యూటీ



బిగ్ బాస్ టెలివిజన్ కార్యక్రమం ద్వారా మంచి గుర్తింపును సంపాదించుకున్న వారిలో దివి ఒకరు. ఈ షో ద్వారా మంచి పాపులారిటీ దక్కించుకున్న ఈ బ్యూటీ ఆ తర్వాత అనేక సినిమాల్లో, వెబ్ సిరీస్‌లలో నటించి తనకంటూ నటిగా మంచి గుర్తింపును సంపాదించుకుంది. ఈ నటి సినిమాల్లో పెద్దగా స్కిన్ షో చేయకపోయినా సోషల్ మీడియాలో మాత్రం తన అందాలతో ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంటుంది. ఇప్పటికీ అనేకసార్లు దివికి సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా ఈ బ్యూటీ మరోసారి తన హాట్ ఫోటోలతో సోషల్ మీడియాను హీటెక్కించింది. ఈ బిగ్ బాస్ బ్యూటీ తాజాగా లైట్ పింక్ కలర్‌లో పొట్టి జాలి డ్రెస్ ధరించి, దానికి తగిన హై హీల్స్ వేసుకొని, లైట్ పింక్ కలర్‌లో ఉన్న హ్యాండ్ బ్యాగ్ పట్టుకొని అందంగా ఫోటోలకు స్టిల్స్ ఇచ్చింది. ఇందులో ఈమె తన కురులను మరింత హైలైట్ చేసేలా ముందుకు, వెనక్కు వేస్తూ నడుస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చింది. ఈ పిక్స్‌లో దివి చాలా అందంగా, గ్లామరస్‌గా కనిపించడంతో మరోసారి ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఫోటోలు వైరల్‌గా మారాయి. 'ఇన్‌స్టా'లో ఈ ముద్దుగుమ్మ పోస్ట్ చేసిన ఈ ఫోటోలకు కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. బ్యూటిఫుల్, వావ్ లాంటి కామెంట్లతో పాటు లవ్, ఫైర్ సింబల్స్ ఎమోజీలను ఎక్కువగా కామెంట్ల రూపంలో పెడుతున్నారు.

**నా జీవితంలో అవి ఎప్పటికీ మర్చిపోలేని**

# మధుర జ్ఞాపకాలు : ప్రియాంక మోహన్



టాలీవుడ్‌లో అతి తక్కువ సమయంలోనే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటి ప్రియాంక అరుళ్ మోహన్. నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో వెండితెరకు పరిచయమైన ఈ సుందరి, అటు అందంతోనూ, ఇటు అభినయంతోనూ తెలుగు ప్రేక్షకుల మనసు దోచుకుంది. రీసెంట్‌గా ఆమె నటించిన 'మేడ్ ఇన్ కోరియా' ఓటీటీలో భారీ విజయాన్ని సాధించడంతో ఆమె పేరు మారుమోగిపోతోంది. ఈ నేపథ్యంలో ప్రియాంక తన మనసులోని మాటలను ఒక ఇంటర్వ్యూ ద్వారా పంచుకున్నారు. ప్రియాంక తన విద్యాభ్యాసం గురించి చెబుతూ.. తాను బయో టెక్నాలజీలో డిగ్రీ చేశానని తెలిపారు. అయితే చదువుకుంటున్న సమయంలో కూడా తన మనసంతా సినిమాలపైనే ఉండేదని, తెరపై నటిగా కనిపించాలన్నదే తన ఏకైక లక్ష్యమని చెప్పారు. చదువు పూర్తవ్వగానే తన కలను నిజం చేసుకునే క్రమంలో 'ఒంధ్ కథే హెళ్లా' అనే కన్నడ సినిమాతో నటనలో అడుగు పెట్టారు. నాని, శర్వానంద్ వంటి హీరోలతో పనిచేయడం ద్వారా తాను నటిగా ఎంతో నేర్చుకున్నానని ప్రియాంక వెల్లడించారు. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యా ణ్‌తో కలిసి సినిమాలో నటించిన క్షణాలు తన జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేని మధుర జ్ఞాపకా లని ఆమె ఎమోషనల్ అయ్యారు. కేవలం గ్లామర్ పాత్రలే కాకుండా, విభిన్నమైన పాత్రలు చేయడా నికే తాను ఇష్టపడతానని ప్రియాంక స్పష్టం చేశారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787